




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 203 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 30 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :203 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 30 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur







## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- తెలుగు సంవత్సరాది ఉగాది
- ఓ ప్రకటన విడుదల చేసిన పవన్ కళ్యాణ్
- తెలుగు లోగిళ్లు సిరిసంపదలతో పచ్చగా ఉండాలని ఆకాంక్ష



**పెన్ పవర్ డెస్క్:** తెలుగు సంవత్సరాది ఉగాది. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. మన ముంగిళ్ళకు వచ్చిన ఉగాది తెలుగువారి వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఉగాది పండుగ ఈసారి విశ్వావసు అనే గంధర్వుడి

వివరాలు 2లో..

# పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా..

## టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సీఎం చంద్రబాబు

- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం
- టీడీపీ కార్యకర్తలు, నేతలకు చంద్రబాబు పార్టీ ఆవిర్భావ దినోత్సవం విషెస్
- 60 వేల మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష అన్న చంద్రబాబు
- తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమేనని వ్యాఖ్య




**పెన్ పవర్ డెస్క్:** తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 60 వేల మంది టీడీపీ కార్యకర్తలు, నాయకులతో టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని తెలిపారు. టీడీపీ ప్రజల కష్టాల నుంచి ఆవిర్భవించిన పార్టీగా చంద్రబాబు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ప్రజానికానికి, అభిమానులకు నా ధన్యవాదాలు. వివిధ వర్గాల ప్రజలు రకరకాల పండుగలు జరుపుకుంటారు. కానీ అన్నివర్గాల వారు జరుపుకునే పండుగ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం. నాలుగు దశాబ్దాలుగా పార్టీతో నడుస్తున్న నాయకులు, కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. ఏ పార్టీకి లేనటువంటి సిద్ధాంతాలతో మనం ముందుకెళుతున్నాం. పదవులు, అధికారం కోసం కాకుండా తెలుగుజాతిని అన్ని విధాలా ముందుంచాలన్న లక్ష్యంతో ప్రజలే ముందు అనే విధంగా పని చేస్తున్నాం. ఆత్మగౌరవ

వివరాలు 2లో..

## కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భానుడి ఉగ్రరూపం...



- మార్చి చివరి నాటికే 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- సాధారణం కంటే 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్న ఐఎండీ
- ఏపీలోని 150 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత

**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో మార్చి చివరి నాటికే పగటి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. పలు జిల్లాల్లో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సగటున 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఏపీలో సాధారణం కంటే 4 డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మారని మధ్యతరగతి స్థితిగతులు

ఎక్కడ చూసినా ఉరుకులు– పరుగులు. కుటుంబ పోషణ కోసం పడరాని పాట్లు, ఆరోగ్య సంరక్షణ కోసం ఉదయాన్నే వ్యాయామాలు...పిల్లల చదువుల కోసం తంటాలు పడుతూ, లక్షల్లో ఫీజులు కడుతూ, హైరానా పడుతూ, నిద్రలేని రాత్రులు గడుపుతూ,మానసిక రుగ్మ తలకు గురవుతున్న మధ్యతరగతి జీవుల ఆర్థిక స్థితిగతులు మారకుండా సాంకేతిక పరిజ్ఞానం పేరుతో ఏదో సాధించేశామని చెప్పుకోవడం అతిశయోక్తి మాత్రమే కాగలదు. విజ్ఞానం పెరిగినా ఆర్థిక బాధలు ఆయుష్షును మింగేస్తున్నాయి.మానవ విజ్ఞానం గగనాన్ని తాకింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచాన్ని దగ్గర చేసింది. అయినా ఎక్కడో ఏదో వెలి తి, అసంతృప్తి కనిపిస్తున్నాయి. ఒకప్పటికీ, ఇప్పటికీ మానవ జీవితంలో ఎన్నో మా ర్పులు సంభవించాయి. మానవ జీవిత గమనంలోని మలుపులను, మార్పులను ఒక్కసారి అవలోకనం చేసుకోవడానికి చరిత్ర పుటలను వెనక్కి తిప్పి చూస్తే మనకే ఆశ్చర్యం కలుగక మానదు. మానవ పరిణామ క్రమం ఒక ఎత్తయితే, నాగరికత పెరిగిన తర్వాత మనిషి జీవన విధానంలో సంభవించిన పెను మార్పులు మరొక ఎత్తు. దీనికి కారణం మనిషి ఆలోచనలు, ఆ ఆలోచనలకు కార్యరూపమిచ్చి, ప్రయోగాత్మక పద్ధతిలో విశ్లేషించడం, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ప్రదర్శించడం. తాము ఊహించిన విషయాలు, ఆలోచనలు నిజమా? కాదా? అనే అంశం పై ప్రయోగాల ద్వారా నిర్ధారణకు రావ డం విజ్ఞాన తృష్ణకు దారితీసింది. దీనినే క్లుప్తంగా సైన్స్ అని చెప్పవచ్చు. ప్రపంచ గమనాన్ని మార్చిన సైన్స్ ప్రజా జీవితాలను ఎంతో సౌకర్యవంతంగా మలచింది. ఈ ప్రపంచంలో ప్రతీ జీవికి తెలివితేటలున్నాయి. అయితే మానవజాతికున్న మేధస్సు మిగిలిన జీవరాశులకు లేకపోవడం వల్ల సమస్త ప్రాణులను, సకల సృష్టిని శాసించగల స్థితికి మానవుడు చేరుకున్నాడు. మానవ సామర్థ్యానికి ఆసక్తి, పట్టుదల తోడు కావడం వల్ల ఏదైనా సాధించగల మహోన్నత స్థితిని సాధించాడు. పూర్వకాలంలో కొన్ని ప్రపంచ దేశాలు పలు రకాల మహమ్మారులకు తుడిచిపెట్టుకుపోయాయి. ఇలాంటి సం ఘటనలు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడానికి దోహదం చేసాయి. ఇటీవలి కాలంలో కోవిడ్ మహమ్మారికి ప్రపంచం సుమారు రెండు సంవత్సరాలు స్తంభించిపోయింది. మానవ విజ్ఞానం వల్ల ఈ మహమ్మారికి త్వరితగతిన వ్యాక్సిన్ కనిపెట్టడం జరిగింది.మశూచి, ప్లేగు, కలరా వంటి మహమ్మారుల వల్ల కోట్లాది మంది ప్రజలు మృ త్యువాత పడ్డారు. అప్పట్లో వైద్యశాస్త్రం అంతగా అభివృద్ధి చెందలేదు. ఈ కారణంగానే ఇంతటి విధ్వంసం జరిగింది. ఎడ్వర్డ్ జెన్నర్ ప్రపంచంలో మొట్టమొదటి సారిగా వ్యాక్సిన్‌ను కనిపెట్టి మశూచికి అడ్డుకట్ట వేసాడు. తర్వాత కాలంలో అనేక వ్యాధులకు అనేక వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చి, మరణాల సంఖ్యను తగ్గించాయి.ఈ విశాలమైన భూభాగంపై మానవాళి భాగస్వామ్యం ఒకశాతం మాత్రమే. భూతలంపై ఇంత స్వల్ప శాతం గల మానవుడు 99 శాతం జీవరాశులను శాసించ డం, కేవలం మానవ దయాదాక్షిణ్యాల మీద పలు జీవరాశు ల మనుగడ ఆధారపడి ఉండడం పెరిగిన మానవాధిక్యతకు పరాకాష్ఠ గా చెప్పవచ్చు.మానవ విజ్ఞానం పెరగడం, టెక్నాలజీ శరవేగంగా మానవ జీవితాల్లో ప్రవేశించడం వల్ల అనేక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన మాట వాస్తవం. అనేక రంగాల్లో మానవ మేధ స్సు ప్రపంచ గమనాన్ని సమూలంగా మార్చడం జరిగింది. పంచ భూతాలను సైతం తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఆశిస్తున్న శాస్త్ర విజ్ఞానం మరణాన్ని జ యించడంలో మాత్రం వైఫల్యం చెందింది. వార్ధక్యాన్ని నిలువరించి, వయసును తగ్గించడానికి ఏజ్ రివర్సింగ్ పేరిట పరిశోధ నలు జరుగుతున్నాయి. శాస్త్ర పరిశోధనల విషయంలో కూడా ఇకపై సంయమనం పాటించాలి.ఒకవైపు సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినా, మరోవైపు ప్రజాజీవితం సాఫీగా సాగడం లేదు. చాలా దేశాలు పేదరికంతో అలమటిస్తున్నాయి. తినడానికి తిండి, ఉం డడానికి గూడు, తాగడానికి సరైన నీరు దొరక్క అత్యంత దుర్భర జీవితం గడుపుతున్న అభాగ్యుల ఆర్తనాదాలు శూన్యంలో కలిసి పోతున్నాయి. విద్య,వైద్య సదుపాయాలు లేక ప్రపంచంలో చాలామంది ప్రజలు మిగిలిన ప్రపంచంతో పోటీ పడలేక దైన్యంగా,భారంగా జీవితాలను నెట్టు కొస్తున్నారు. పేదరికంలో మగ్గిపోతున్న దేశాల సంగతి ఈ విధంగా ఉంటే, అభివృద్ధి చెందిన,అభివృద్ధి సాధించిన దేశాల పరిస్థితి మరో విధంగా ఉంది. పెరిగిన కాలుష్యం మనం పీల్చే గాలిని విషతుల్యం చేస్తున్నది.మనం భుజించే ఆహారం రసాయనాలతో నిండి ఉంటున్నది. ఒకవైపు భూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. శీతల దేశాలు కూడా రాబోయే కాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల అనేక మార్పులు సంతరించుకునే అవకాశాలున్నాయి. నీటి లభ్యత లేక పంటలు పండక, పలు దేశాల్లో ఆహార భద్రతకు పెను ప్రమాదం ఏర్పడే అవకాశముంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయకపోతే సమస్త భూగోళం గందరగోళంలో పడే అవకాశముంది.ఏది ఏమైనప్పటికీ పెరుగుతున్న విజ్ఞానం వలన కొత్తగా సమస్యలు ఉత్పన్నం కారాదు. మన పరిశోధనల గమ్యం మారాలి. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా జీవించే విధంగా మార్గాలు చూపాలి. పరిశుభ్రమైన నీరు అందరికీ అందాలి. అంతరిస్తున్న నీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రసాయనాలకు ప్రత్యామ్నాయంగా కాలుష్యానికి తావులేని ఆవిష్కరణలు జరగాలి. ప్రజలకు ఆరోగ్య వంతమైన జీవన విధానం అందించడంలో శాస్త్ర వేత్తలు కృషిచేయాలి. నూతన పరిశోధనల వల్ల ఏర్పడే విపత్కర పరిణామాలకు పరిష్కారం కనుగొనాలి. మానవాళికి ఇబ్బంది లేని పరిశోధనలకు ప్రాధాన్యత నివ్వాలి కాలక్రమంలో జరిగిన అనేక మార్పుల వల్ల మానవుడు నేడు ఆధునిక యుగానికి ఆవిష్కర్తగా మారాడు. ఎన్నో సంఘటనలు, ఎన్నో ఆలోచనలు,ఎన్నో పరిశోధనల ఫలితంగా మనిషి ఎంతగా ఎదిగినా ఏదో సాధించాలనే తపనతో నిరంతరం తపించడం అతని నైజం. అయితే మానవ ఎదుగుదలకు సంస్కారాన్ని, వివేకాన్ని,విలువలను జోడించాలి. అలాగే అవినీతి, విపరీతమైన ఆర్థిక అంతరాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయి. ఈ ప్రపంచంలో కొందరు అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతుంటే, మరికొంతమంది జీవితాలు నిరంతరం ఆవేదనాభరితంగా ఉంటున్నాయి. సాంకేతిక విప్లవం తెచ్చిన మార్పులతో వీరి జీవితాలు మారతాయా? ఇలాంటి సమస్యలకు పరిష్కారం ఆలోచించాలి. ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగుపడాలంటే వారి ఆర్థిక స్థితిగతులను మార్చాలి. ఆర్థిక పరిపుష్టితో విజ్ఞాన శాస్త్ర ఫలితాలను సులభంగా అందుకోవచ్చు. జనజీవితాలకు ఆరోగ్య భద్రత, ఆహార భద్రత లేకుండా ప్రపంచంలో ఎంత గా శాస్త్ర విజ్ఞానం పెరిగినా, ఎన్ని ఆవిష్కరణలు జనబాహుళ్యాన్ని ముంచెత్తినా ప్ర యోజనం శూన్యం. ప్రపంచ దేశాలన్నీ ఆహారభద్రతకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నా, దానిని అందుకునే అవకాశం అందరికీ లేకపోవడం, సైన్స్ ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చినా, సైన్స్ ఆవిష్కరణల ను అందుకోలేని ప్రజల ఆర్థిక పరిస్థితులపై దృష్టిసారించాలి. గగనాన్ని తాకిన విజ్ఞానం ఆర్థిక అంతరాలను అధిగమించాలి. కొందరు ఆకలితో, కొందరు అజీ ర్తితో... కొందరు ఆకాశహర్మ్యాల్లో, మరికొందరు పూరిపాకల్లో నివసిస్తున్నారు. పూట గడవక కొందరు, తరతరాలకు తరగని సంపదతో ఇంకొందరు ఈ ప్రపంచం లో అంతులేని ఆర్థిక అంతరాలతో జీవిస్తున్నంత కాలం మన ఆలోచనలు గగన సీమలో ఉన్నా, వాస్తవం మాత్రం పూరిగుడిసెలో, పేదరికంలో,కటికనేలపై నిద్రించక తప్పదు.సాంకేతిక ఫలాలు అందరికీ అం దాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకునే స్థాయిలో ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలి. భూతలంపై మానవాళి ప్రశాం తంగా జీవించే పరిస్థితులు ఏర్పడాలి.

# పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా..

- మొదటి పేజీ తరువాయి

నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు. నేను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిచాను. రోజురోజుకూ టీడీపీ బలోపేతమవడానికి కార్యకర్తలే కారణం. పసుపు జెండా అంటే ఒక స్ఫూర్తి.

టీడీపీ ఆవిర్భావం ముందు, ఆ తర్వాత అన్న విధంగా తెలుగుజాతిని చూడాలి. సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి వెనకబడిన వర్గాలకు అండగా నిలబడ్డాం. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు రూ.2లకే కిలో బియ్యం, పెన్షన్, జనతా వస్త్రాలు, పక్కా ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. దేశంలో సంక్షేమ యుగాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆరే. తెలంగాణ ప్రాంతంలో పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించడంతో పాటు మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆస్తిలో వాటా హక్కు కల్పించింది టీడీపీ. టెక్నాలజీని అందిపుచ్చుకుని అవకాశాలు సృష్టించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా ఉండి జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించింది. ఇది మన తెలుగుజాతికి గర్వకారణం. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడ్డామంటే దీనికి కార్యకర్తల త్యాగాలు, పోరాటాలే కారణం. 2019 తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరింపులు, అరెస్టులు వంటి చర్యలతో భయోత్పాతం సృష్టించినా కార్యకర్తలు జెండా వదల్లేదు. గొంతుపై కత్తిపెట్టి చంపుతామన్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారంటే...అలాంటి కార్యకర్తలు ఉండటం పార్టీకే గర్వకారణం. 43 ఏళ్ల చరిత్రలో ఎంతో మంది నాయకులను పోగొట్టుకున్నాం. పరిటాల రవి, ఎర్రన్నాయుడు, లాల్ జాన్ బాషా, బాలయోగి, కోడెల శివప్రసాద్ లాంటి గొప్ప నాయకులను కోల్పోయాం. త్యాగాలు, పోరాటాలు టీడీపీకి కొత్తకాదు. ఏం చేసినా రాష్ట్రం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ కేడర్ నిలబడ్డారు.

ఈసారి మహానాడును కడపలో నిర్వహించబోతున్నాం. పేదలకు అండగా నిలవాలని ఎన్టీఆర్ ఎప్పుడూ అంటుండేవారు. ఆ ఆశయ సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా బాగున్నవారు అట్టడుగున ఉన్నవారికి సహకారం అందించి పైకి తీసుకురావడం. కోటి సభ్యత్వాలు అనేది అసాధారణ రికార్డ్. పార్టీ సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం. కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాకంక్షలు తెలపడమే కాదు.. వారికి జన్మంతా రుణపడి ఉంటాను. పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా. కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష. తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమే" అని చంద్రబాబు అన్నారు.

# కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో భానుడి ఉగ్రరూపం...

- మొదటి పేజీ తరువాయి

నమోదవుతున్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఏపీలోని 150కి పైగా మండలాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని ఐఎండీ తెలిపింది. హీట్ వేవ్స్ కారణంగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వివరించింది. కొమరోలు, నంద్యాల, కమలాపురంలో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది. ఎస్.కోట, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రుద్రవరంలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టువెల్ల డించింది. కోస్గి, మిళియాపుట్టు, తాడిమర్రి, సబ్బవరం, వీరఘట్టంలో 41 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొంది.

గుంతకల్లు, గోపాలపురం, తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, మచిలీపట్నం, నరసరావుపేట, ఏలూరులో 40 డిగ్రీల వేడిమి నమోదైనట్టు ఐఎండీ వివరించింది.

# తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

పేరిట వచ్చిందని, ఈ ఉగాది పండుగకు తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "జీవితం కష్టసుఖాల సమ్మేళనం. మన ఉగాది పచ్చడిని అందుకు నిదర్శనంగా భావిస్తాం. గత ప్రభుత్వ పాలన కష్టాలమయం కాగా, ఇప్పుడు ప్రజలకు సుఖాలను

అందించే మంచి పాలన ఏపీలో ప్రజల ముంగిటనకు వచ్చింది. చైత్రమాసపు శోభతో వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీ విశ్వావసు నామ ఉగాది తెలుగు లోగిళ్లను సిరిసంపదలతో పచ్చగా ఉంచాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## చీరాల, బాపట్ల మధ్యలో టూరిజం సర్క్యూట్ ఏర్పాటు: ఏపీ పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్

కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా మంజూరైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్‌లో అధునాతన సదుపాయాలు కల్పించి, మరింత సుందరంగా తీర్చిదిద్ది బ్లూ ఫ్లాగ్ బీచ్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా అడవిపల్లెపాలెం గ్రామంలో మంత్రి కందుల దుర్గేశ్ వీ వాటర్ స్పోర్ట్స్ ప్రాజెక్టును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికామన్నారు. అందులో భాగంగా వి రిసార్ట్స్ పేరుతో బాపట్లలో అధునాతనమైన రిసార్ట్స్ నిర్మించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టి, భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేసి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నందుకు అధినేత సందీప్‌ను మంత్రి అభినందించారు.

చాలా మంది రిసార్ట్స్ ఏర్పాటుకే పరిమితం అవుతారు కానీ ఇలాంటి యాక్టివిటీస్ ప్రవేశపెట్టడం అరుదన్నారు. త్వరలోనే చీరాల–బాపట్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్‌గా చేసేందుకు సన్నాహాలు చేస్తామని మంత్రి తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట వేస్తామన్నారు.రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంత పర్యటనకు వస్తే రెండు మూడు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, చుట్టూ ఉన్న ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు బీచ్, అగ్రి, మెడికల్, అడ్వెంచర్, స్పోర్ట్స్, వెల్‌నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం కలుగుతుందని మంత్రి దుర్గేశ్ అన్నారు.

# సంక్షేమ సారధి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న: మంత్రి నారా లోకేశ్

- టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం
- టీడీపీ ఆవిర్భావ సభలో మాట్లాడిన ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతానన్న లోకేశ్
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది పార్టీ విధానమని వెల్లడి
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించాలని విజ్ఞప్తి



పసుపు జెండా మనకు ఎమోషన్... 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూశాం. మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేశ్ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్.

### కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం..

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేశారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43 ఏళు గా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్..

సమాజమే దేవాలయం–ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్... దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్... తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టీడీపీ. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టీడీపీ. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టీడీపీ. బీసీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టీడీపీ. కుల వివక్ష లేకుండా చేసింది టీడీపీ అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

### మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!

మనకి గల్లీ రాజకీయాలు తెలుసు–ఢిల్లీ రాజకీయాలు తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టీడీపీ. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడంలో మన కృషి ఉంది. జీఎంసీ బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాం. తెలుగుదేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రస్ లేకుండా పోయారని నారా లోకేశ్ అన్నారు.

### అరాచకానికి ఎదురొడ్డాం... ప్యాలెస్‌లు బద్దలుకొట్టాం..

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుంచి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయంపై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని లోకేశ్ తెలిపారు.

### పేదరికం లేని సమాజమే టీడీపీ లక్ష్యం..

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. త్వరలోనే పీ4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుందని మంత్రి లోకేశ్ చెప్పారు.

### కార్యకర్తలకు తగిన గుర్తింపును ఇస్తాం..

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టీడీపీ. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో 1,78,041 సభ్యత్వాలు... రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మొత్తం 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టీడీపీ. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

### పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా..

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్లాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని లోకేశ్ తెలిపారు.

### రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు..

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూంలో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి. ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని యువనేత నారా లోకేశ్ పేర్కొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రుచి లేని వాడపల్లి వెంకన్న అన్న ప్రసాదం











- పలువురు భక్తులు ఆవేదన
- ఆలయం పరిసర ప్రాంతాలు శానిటైజర్ లోపించిదని భక్తుల ఆగ్రహం

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చ్ 29:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంచేసియున్న కోనసీమ తిరుమల చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువైయున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాది గా భక్తులు తరలి వస్తున్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఆలయంలో జరుగు అన్నప్రసాద కార్యక్రమం అత్యంత ప్రసిద్ధి చెందిందని ఆ స్వామివారే స్వయంగా వండి వడ్డించినట్లు ఎంతో రుచికరంగా ఉండేదని కానీ నేడు గతానికి కొంత వ్యత్యాసం ఉందని విశాఖ నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన కొంతమంది భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. శనివారం స్వామివారి దర్శనానికి వచ్చిన కొంతమంది భక్తులు మాట్లాడుతూ అన్న ప్రసాదం విషయంలో గతంలో స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి అన్న ప్రసాదం అందించే అనుభూతిని పొంది ఉన్నామని నేడు ఈ విషయంలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, అన్న ప్రసాదం నాణ్యత కూడా తగ్గిందని, తను ఏటా వైజాగ్ నుంచి స్వామివారి దర్శనానికి వస్తామని ఇప్పటికీ నాలుగు సార్లు వచ్చామని గతంలో అన్న ప్రసాదం చాలా రుచికరంగా ఉండేదని అన్నారు. మరి కొంతమంది మాట్లాడుతూ అన్నప్రసాదం సాంప్రదాయ బద్ధంగా అరటి విస్తరిలో అన్న ప్రసాదం పెట్టే వారని ప్రస్తుతం ప్లాస్టిక్ ప్లేట్లలో చిన్న అరిటాకు వేసి పెట్టడం అనేది సాంప్రదాయాన్ని విస్మరించినట్లు ఉందని భక్తులు వాపోయారు. ఆంధ్ర రాష్ట్రమంతా ప్లాస్టిక్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిస్తే ఇక్కడ మాత్రం ఆలయానికి వచ్చే భక్తులకు ప్లాస్టిక్ ప్లేట్లులోనే భోజనాలు వడ్డనలు చేయడం ఇడ్డోరంగా ఉందని,రాబోయే రోజుల్లో ఆలయం లో కొన్ని మార్పులు చేసినట్లయితే భక్తులకు దేవాలయంపై విశ్వాసం మరింత పెంపొందించినట్లు ఉంటుందని కొంతమంది భక్తులు సూచించారు. అలాగే స్వామి వారి మాడవీధుల్లో ప్రదక్షిణాలు చేసే భక్తులకు సరైన నీటి సదుపాయం కూడా లేదని మండే వేసవిలో భక్తుల దాహార్తి తీర్చడానికి మాడ వీధుల్లో ఏర్పాటు చేసిన తాగునీటి రిఫ్రిజిరేటర్లు వద్ద నాచు కట్టి శుభ్రత లేకుండా దర్శనమిస్తుంది. అవి భక్తులు పిల్లలు వృద్ధులు ఆ నీటి నే తాగుతున్నారు, ఆ నీటినే చిన్నారులు వృద్ధులు తాగడంతో డయేరియా, వాంతులు విరోచనాలు వంటి జబ్బు పడే ప్రమాదం ఉందని భక్తులు వాపోతున్నారు. రుసుములపై పెట్టే శ్రద్ధ భక్తుల వసతిలో లేదని భక్తుల ఆవేదన చెందుతున్నారు. భక్తులకు ఎప్పటికప్పుడు మెరుగైన వసతులు చేస్తున్నామని చెప్పడమే తప్ప, అవి ఆచరణలో పెట్టే పద్ధతి లేదని, ఆలయం పరిసర ప్రాంతాలు శానిటైజర్ లోపించిదని దీనికి ఉదాహరణ ప్రతి కూలర్ వద్ద క్రింది బాగాన్న ఉన్న ప్రాంతాల్లో నాచుకట్టి ఉండడమేనని , కనీసం శానిటైజర్ చేయించలేని దుస్థితి నెలకుందని భక్తులు వాపోతున్నారు. ఆలయ అధికారి వాస్తవాలను మరిచి అవాస్తవాలను నూరి పోసే వారిమాటలను తల క్కెంచుకుంటున్నారని వాస్తవాలును కళ్ళు తెరిచి చూడాలని భక్తుల ఆవేదన చెందుతున్నారు. నూతనంగా ఏర్పడిన ఆలయ మహిళా సిబ్బంది, శనివారం అంతరాలయ దర్శనం లేకపోయినా ఆలయంలో వారికి నచ్చిన వారిని అంతరాలయంలోకి పంపుతున్నారని , వారికి నచ్చిన వారికె అంతరాలయం దర్శనంలోకి పంపుతున్నారని ,మిగిలిన వారిని బయటనుండే పంపిస్తున్నారని,దీంతో కొంత మంది భక్తుల పెదవి ఇరుస్తూ అసహనం వ్యక్తంచేస్తూ,భవిష్యత్ లో ఈవిధంగా ఉంటే దేవుని పై విశ్వసనీయత కోల్పోతామని వాళ్ళ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కలెక్టర్, జడ్పీ చైర్మన్ లను కలిసిన ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 29.** గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్ సెల్వినిని క్యాంపు కార్యాలయంలో, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ పద్మను శనివారం వేరువేరుగా కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రిజర్వుడు నియోజకవర్గమైన గోపాలపురం అభివృద్ధికి అమడ దూరంలో ఉందని అన్నారు. మారుమూల గ్రామాల్లో రహదారులు, మురికి నీటి కాలువల నిర్మాణాలు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఈ ఏడాది వేసవికాలంలో ఎండలు తీవ్ర రూపం దాల్చుతున్నాయన్నారు. ప్రజలకు, పశువులకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సంబంధించి ప్రత్యేకమైన ప్రణాళికలు తయారుచేసి ప్రజల దాహార్తిని తీర్చాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని, జడ్పీ చైర్మన్ కు శ్రీవెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు.







# అనపర్తి రామకృష్ణ సేవా సమితి కార్యదర్శికి ఉగాది పురస్కారం..

**అనపర్తి పెన్ పవర్ మార్చి 29** :అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితి ప్రధానకార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం' ఉగాది పురస్కారం' ప్రకటించింది. సమితి ప్రధానకార్యదర్శిగా సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా సుబ్బారెడ్డిని ఈ పురస్కారం వరించింది. అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితి గత 23 ఏళ్లుగా స్వామి
వివేకానంద భవజాలాన్ని యువత, విద్యార్థులకు అందిస్తూ వారిలో చైతన్యాన్ని జాగృత పరుస్తోంది. వ్యక్తిత్వ
వికాస సదస్సులు, టాలెంట్ టెస్టు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుంది. వివిధ రంగాల ద్వారా సమాజానికి 'సేవలు అందిస్తున్న స్ఫూర్తి ప్రదాతలను స్వామి వివేకానంద పురస్కారాలతో సత్కరిస్తూ, సమాజ అవసరాలకు తగినట్లుగా వివిధ సందర్భాలలో సమితి తన పరిధిలో ఆర్థిక చేయూతను అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో ఆంధ్ర రాష్ట్ర ఉగాది పురస్కారాన్ని సుబ్బారెడ్డి స్వీకరిస్తారని రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ఉగాది పురస్కార విజేత నల్లమిల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమితి సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం పురస్కారం ప్రకటించడం ఆనందదాయకమని, ఈ పురస్కారం మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.



## ఉగాది కానుకగా పల్లెకు పండుగ



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,మార్చి 29** :పోలవరం నియోజకవర్గం లోని పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 24 కోట్ల రూపాయల వ్యయంతో 48 కిలోమీటర్ల మేర సిసి రోడ్లు నిర్మాణం చేసినట్లు పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు తెలిపారు. శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ 3.6 కోట్లతో జీలుగుమిల్లి మండలంలోని ఎనిమిది కిలోమీటర్లు బీటీ రోడ్డు తో అనుసంధానం చేసినట్లు తెలిపారు. 70 లక్షలు రూపాయలతో నాలుగు కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా 4300 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మించినట్లు తెలిపారు. ఉగాది కానుకగా మరో పల్లె పండుగ తెచ్చినట్లుగా ఉందని అన్నారు. మండలాల అనుసంధానంతో 557 కోట్ల రూపాయలతో 12 02 కిలోమీటర్లు రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలోని పింఛన్లు పెంచడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. నిర్వాసితులకు 828 కోట్లు పరిహారం అందజేసి వారి జీవితాలలో వెలుగులు నింపడం జరిగింది అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధికి నాంది పలుకుతోందని అన్నారు. గ్రామాలలో పల్లె పండుగ వాతావరణం కనిపిస్తుందని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## బొడ్లంకరామాలయం నిర్మాణానికి లక్ష ఆర్థిక సహాయం చేసిన బిజెపి నాయకుడు కంబాల.......



**అడ్డతీగల, పెన్ పవర్, మార్చి 29:** అడ్డతీగల మండలంలోని ఎటువంటి ఆదరణకు నోచుకోని, బొడ్లంక గ్రామంలో గల రామాలయం నిర్మాణానికి గోకవరం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు కంబాల. శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు, అల్లూరి సీతారామరాజు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఈ. స్వప్న కుమారి తెలిపారు. శుక్రవారం స్వప్న కుమారి ఆధ్వర్యంలోని బొడ్లంక సర్పంచ్ బోనెం. రాఘవ ఆధ్వర్యంలోని గ్రామస్తులు కంబాల. శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి, తమ గ్రామంలో రామాలయ పరిస్థితిపై విన్నవించడంతో వెంటనే స్పందించిన కంబాల.శ్రీనివాసరావు తక్షణ సాయంగా బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్నకుమారి ఆధ్వర్యంలో రామాలయ నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టమని పేర్కొంటూ లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగిందని, బొడ్లంక గ్రామస్తులు పేర్కొన్నారు. బోడ్లంక రామాలయం నిర్మాణానికి దాత కంబాల. శ్రీనివాసరావు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడానికి దోహదపడిన, బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్న కుమారికి బోడ్లంక గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్యకర్తలారా..! మీ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది...





### "న్యాయం కోసం నల్లమిల్లి" సభలో...
### ఆసాంతం ఉద్విగ్నం.. ఉద్వేగంతో...

**అనపర్తి పెన్ పవర్ మార్చి 29** :కార్యకర్తలారా.. మీ కష్టం వెలకట్టలేనిది... మీ రుణం తీర్చుకోలేనిది.. మీ కుటుంబాలకు మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.. అంటూ ఉద్విగనభరిత వాతావరణంలో గద్గద స్వరంతో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆ ఉద్వేగ భరితమైన మాటలు అందరి హృదయాలను చెమర్చేలా చేశాయి. అసెంబ్లీ టిక్కెట్టు సందిగ్ధత సమయంలో న్యాయం కోసం నల్లమిల్లి అనే కార్యక్రమాన్ని చేపట్టి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో కుటుంబ సమేతంగా విచ్చేసిన రామకృష్ణారెడ్డి పై విధంగా స్పందించారు. సందిగ్ధవస్తా వచ్చిన సమయంలో మీ వెనుక మేము ఉంటామంటూ ఉవ్వెత్తున లేచి వచ్చిన ప్రజా కెరటానికి పార్టీల సైతం పందాను మార్చుకొని తాను తెలుగుదేశం పార్టీని వదలని మొండికేసినప్పటికీ సంకీర్ణధర్మంలో నీవు బిజెపికి వెళ్లక తప్పదు అంటూ అధిష్టానాలు బుజ్జగిస్తేనే పార్టీ పార్టీ మారానని, దానికి కారణం మీరు అందించిన ప్రోత్సాహమేనని ఉద్విగ్నంతో మాట్లాడారు. వేదికపై నుంచి మాట్లాడుతూ గత సంవత్సర నెమరు వేసుకుంటుంటే మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి వేదిక పైనున్న కుటుంబ సభ్యులు, వేదిక ముందున్న కార్యకర్తలు ద్వితీయ శ్రేణి నాయకులు కన్నీటి పర్యంతమయ్యారు. గడిచిన కాలం చూస్తుంటే ఈ సమస్యలన్నీ మనల్ని చుట్టుముట్టాయా... వాటి నన్నిటిని మీ సహాయంతో మేమే దాటుకు వచ్చామా అని తలచుకుంటే ఒక ఇంత గర్వంగానే ఉందన్నారు. "న్యాయం కోసం నల్లమిల్లి " శ్రీకారం చుట్టిన వేళ విశేషమో,
కార్యకర్తల సంకల్ప, పోరాట ఫలితం కారణంగా తాను ఎమ్మెల్యేగా కూటమి ప్రభుత్వం అధికారానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.
ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
అనపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ
కష్టకాలంతో తమకు అండగా నిలిచిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకునేందుకు నల్లమిల్లికి తోడుగా వచ్చిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేమూలారెడ్డి సతీమణి సత్యవతి , నల్లమిల్లి సతీమణి మహాలక్ష్మి, కొడుకు మనోజ్ రెడ్డి, కుమార్తె సనాతని, కోడలు సుమేఘరెడ్డి విచ్చేశారు. యేడాది క్రితం సంఘటనలు గుర్తుకు తెచ్చుకుని రామకృష్ణారెడ్డి మాట్లాడుతుంటే భావోద్వేగానికి గురైన నల్లమిల్లి, ఆయన సతీమణి మహాలక్ష్మి, కుటుంబ సభ్యులు కంటతడి పెట్టారు. ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని, అన్నివేళలా కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఆనాడు తమ కోణం ప్రాణత్యాగం చేయడానికి కూడా వెనుకాడని పలువురు కార్యకర్తలను గుర్తించి వేదికపై వారిని మూలారెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# టిడిపి తోనే గిరిజన ప్రాంత అభివృద్ధి



టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున




**గంగవరం, పెన్ పవర్, మార్చి 29** :తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో నే గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందిందని టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున్ ఆధ్వర్యంలో నెల్లిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహంకు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే గంగవరం మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు కార్యదర్శి కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మండల ప్రధాన కార్యదర్శి దుమ్ముల భాను ప్రకాష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి పామర్తివీరబాబు, మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ,గ్రామ సర్పంచ్ కలుముల అక్కయమ్మ, యువత అధ్యక్షులు బొట్టా కృష్ణ, బూత్ ఇంచార్జి లు దుమ్ముల రాంబాబు,పులాగే రాజు, సంజయ్ రావు,అలమండ సన్యాసి రావు,పల్లాల వెంకటరెడ్డి,వీర భద్ర రెడ్డి, బుల్లాబ్బాయి,సత్యవేణి,మెడిశెట్టి వెంకటరమణ, గుత్త శ్రీరాములు పరమేష్,కమ్మరి రాంబాబు, మడకం రామారావు, జట్లఅర్జున్,జి.నాగేశ్వరావు కంగల సుబ్బారావు,ముఖ్యనాయుకులు పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు గా రఘునాథ్

**గంగవరం, పెన్ పవర్, మార్చి 29:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడిగా గంగవరం మండలం కు చెందిన సిహెచ్ రఘునాథ్ ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేశారు. రఘునాథ్ గంగవరం మండలం ఇన్చార్జిగా నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గా పార్టీకి అందించిన విశేష సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం జిల్లా పదవిని అప్పగించడం జరిగిందని పలువురు వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానన్నారు . తనకు జిల్లా పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కి కృతజ్ఞతలు తెలిపారు .హర్షం వ్యక్తం చేసిన వారిలో జడ్పిటిసి బేబీ రత్నం, ఎంపీపీ కృష్ణారెడ్డి ,మండల మహిళా సమైక్య మాజీ అధ్యక్షురాలు పావని, వైస్ ఎంపీపీ గంగాదేవి ,రామ తులసి పలువురు ఎంపిటిసిలు సర్పంచులు ఉన్నారు.



## భారత రాజకీయ వ్యవస్థపై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 29:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజకీయ వ్యవస్థపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్. బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయ రాజనీతి శాస్త్ర ఆచార్యులు సుధాకర్ బాబు హాజరై మాట్లాడారు. కళాశాల విద్యార్థులకు భారత రాజకీయ వ్యవస్థపై అతిథి ఉపన్యాసాన్ని ఇచ్చారు. విద్యార్థులలో తమ బాధ్యతల పట్ల అవగాహన కల్పించి మంచి పౌరులుగా మెలగాలని తెలియ చేశారు. దీని ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా. పి .వి.వి. సత్యా నారాయణ, అకడెమిక్ కో-ఆర్డినేటర్ పి.విశ్వశ్వర్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు
# ఉపకరణముల పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 29:** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల గల విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు సంబంధించిన 31 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో సంస్థ వారి వీల్ చైర్లు, సిపి చైర్లు, రో లెటర్లు, బ్యాటరీ సైకిళ్లు, ట్రై సైకిల్లు, చెవి మిషన్లు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, మారిశెట్టి భద్రం, ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా విభిన్న ప్రతిభావం అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, మూడు మండలాల ఎంఈఓలు, యుటిఎఫ్ నాయకులు, మూడు మండలాల ఐఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 29:** జగ్గంపేట టౌన్, మండల గ్రామాల్లో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. అనంతరం జగ్గంపేట సెంటర్లో టిడిపి జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామవరం కొత్త రామాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ నేతృత్వంలో జగ్గంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజలందరి పార్టీ అని పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు టిడిపి నాయకత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగాతెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవవేడుకలు.



**అనపర్తి,పెన్ పవర్,మార్చి 29 :**అనపర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటలకు అనపర్తి మండలం రామవరం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాలమూరు మీదుగా అనపర్తి చేరుకుని అనపర్తి ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా వేడుకలు నిర్వహించరు. అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లవెల్లి మనోజ్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆవిర్భావ సభను ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఈ దేశం పార్టీ నల్లమిల్లి మనోజ్ మాట్లాడుతూ సుదీర్ఘ కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ పుట్టిందని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలుగు ప్రజలకు ఏకైక ఆశాదీపం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దేశం పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా



**కూనవరం,పెన్ పవర్,మార్చి 29.**తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు భారపాటి ప్రకాష్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి పూలమాలవేసి,పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం 1982లో పార్టీ స్థాపించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ఓడించి ఒక ప్రభంజనం సృష్టించారని, ప్రజలకి ఇచ్చిన హామీ మేరకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు ఇల్లు, పెత్తందారులలో ఉన్న ప్రజా వ్యవస్థను మండల వ్యవస్థగా మార్చి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. మండలంలో పల్లూరు, బొజ్జరాయి గూడెం గ్రామాలలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు, గడ్డిపాటి ప్రసాద్,చెలికాని ఉమా,నోముల సత్యనారాయణ,గడేసుల ప్రేమ్ చందు,లంబు వాసు, మాజీ సర్పంచ్ సునీత,గ్యాస్ శ్రీను పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్.

**కె.గంగవరం పెన్ పవర్ మార్చి 29:** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు వ్యక్తులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి మరోసారి తన మానవత్వాన్ని సాటి చెప్పారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా కె. గంగవరం మండలం పేకేరు, శివల తదితర గ్రామాల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తకు, అభిమానులకు పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుల కోరిక మేరకు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేకేరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఏడుకొండలకు రూ.15 వేలు, శివల గ్రామంకు చెందిన మానసిక దివ్యంగుడు పితాని బ్రహ్మం కు రూ.5 వేలు వెరసి మొత్తం రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఒక్క మాటతో ఇరువురికి ఆర్థిక సహాయం అందించిన మంత్రి సుభాష్ కి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ పండుగ నేపథ్యంలో ఆర్థిక సాయం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి సుభాష్ సేవా దృక్పథాన్ని ప్రశంసించారు.



## మీ భవిష్యత్తులను బాగు చేసుకోండి...




చదువుకున్న కాలేజీకి పేరు తీసుకురండి...

**అనపర్తి,పెన్ పవర్,మార్చి 29:** అనపర్తి పాలిటెక్నికల్ కళాశాలలో పట్టాలను అందుకుని తద్వారా ఉద్యోగాలను పట్టుకున్న మీ జీవితాలను బాగు చేసుకుంటూ చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఉద్యోగ నిర్వహణకై వెళుతున్న విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.
శనివారం ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనపర్తి కాలేజీ నుంచి 34 మంది విద్యార్థులు నిర్వహణకు వెళుతుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కాలేజీ నుంచి మరింత మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ విజయకుమార్ అధ్యక్షత కార్యక్రమంలో 13 మంది ఎలవర్తి ఇంజనీరింగ్ కంపెనీ లో, ముగ్గురు రమేష్ ఏరోస్పేస్ లేబరేటరీస్ లో , ఇద్దరు హెచ్ ఎల్ మాండోలో, ఏడుగురు వీల్స్ ఇండియాలో, ఇద్దరు భవాని కాస్టింగ్ లో, సన్రైస్ పాలిమర్స్ లో ముగ్గురు, ఎలక్ట్రో మెక్ ఇంజనీరింగ్ లో ముగ్గురు ఉద్యోగ అవకాశాలు పొందారని ప్రిన్సిపల్ తెలిపారు. అనంతరం ఆయా కంపెనీల ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.

## వైఎస్ఆర్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుని గా మరియాదాసు



**కూనవరం,పెన్ పవర్,మార్చి 29.**వైయస్సార్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సెల్ అధ్యక్షునిగా ఆవుల మరియా దాసు ను నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై అచంచలమైన నమ్మకంతో వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ అనంతబాబు,మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.2029 ఎన్నికల సమరంలో వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ని చేయడం కోసం,రంపచోడవరం నియోజకవర్గం లో పార్టీ విజయం కోసం కృషి చేస్తానని అన్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మండలంలో పార్టీ బలోపేతానికి నాతో పాటు నా సహచరులు ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా వారిని కొనియాడారు.2029 ఎన్నికల విజయం కోసం పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు,కార్యకర్త ఇప్పటి నుంచే అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ పదవితో నాపై బాధ్యతలు పెరిగాయని పార్టీలో ఉన్న ప్రతి నాయకుని,కార్యకర్తను కలుపుకొని పార్టీ కోసం కృషి చేస్తానని అన్నారు.






## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేసింది టిడిపి- గండ్రోతు





**గోపాలపురం ,పెన్ పవర్, మార్చి 29:**తెలుగు వారి యొక్క ఆత్మ గౌరవాన్ని పేరు ప్రతిష్టలను దేశ నలుమూలల ఇనుమడింప చేసింది తెలుగుదేశం పార్టీయే అని భీమోలు గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు గండ్రోతు శ్రీనివాస్ రావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు మండలంలోని బీమోలు గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు దాకారపు అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గండ్రోతు శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి ని దృష్టిలో ఉంచుకొని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. తెలుగువారికి రాజకీయ పరిజ్ఞానాన్ని అందించడంతోపాటు వారి యొక్క పేరు ప్రతిష్టలను దేశ నలుమూలల చాటారని కొనియాడారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి ఆనాడు స్థాపించిన టిడిపి ఈనాటి వరకు దేదీప్యమానముగా వెలుగుతూ రోజు రోజుకు మరింత అభివృద్ధి చెందడం ఆనందదాయకమన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ నాటిన బీజం నేడు వృక్షమై దశదిశల వ్యాపించడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఆయన తీసుకున్న నిర్ణయాలను నీటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశను శ్రమిస్తున్నారని అన్నారు. టిడిపి తోనే అభివృద్ధి సాధ్యపడుతుంది అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని అన్నారు. అధ్యక్షులు అప్పారావు మాట్లాడుతూ గ్రామ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నారని అన్నారు. జరిగిన ఎన్నికల్లో సైతం తమ పార్టీ కి అధిక శాతం ఓట్లు రావడం ఆనందదాయకం అన్నారు. దీనికి ప్రధాన కారణం టిడిపి ఆధ్వర్యంలో చేస్తున్న సంక్షేమ పథకాలే అని అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గ్రామానికి చెందిన నూక సత్యనారాయణ, పదివేల నరేష్, శ్రీనివాస్ రావు అప్పారావు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని టిడిపి తీర్థం తీసుకున్నారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షులు వింటి నాగేంద్రప్రసాద్, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు బెజవాడ మోహన్రావు, టిడిపి గ్రామ కమిటీ కార్యదర్శి సునాయిల దుర్గారావు, యువ నాయకులు ముప్పిడి పండు, పెనుమాక మోషే, కండెల్లి వెంకట్రావు, నారాయణ అన్నెపు సూర్యనారాయణ, సిరికొండ సాయిబాబా, గండ్రోతు పెదరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రలో గర్వించదగ్గ వ్యక్తి అన్న ఎన్టీఆర్ -అన్నవరం

**గోపాల, పెన్ పవర్ ,మార్చి 29:**రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగువారి కీర్తి ప్రతిష్టలను పెంచిన వ్యక్తి స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నాయకులు కొర్లపాటి అన్నవరం కొనియాడారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. వేద చింతల గూడెం గ్రామంలో జరిగిన ఈ వేడుకలలో ముందుగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నవరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆ నాడు ప్రాంతీయ పార్టీని స్థాపించి ప్రజల సమస్యలపై పోరాటం చేసింది ఎన్టీఆర్ అని అన్నారు. ఆంధ్రులకు టిడిపి పార్టీ ద్వారా రాజకీయ పరిజ్ఞానాన్ని కల్పించి వారి యొక్క అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆనాడు ఆయన స్థాపించిన పార్టీ నేడు ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పార్టీ మరింత దినదిన అభివృద్ధి చెందడం సంతోషించ తగ్గ విషయం అన్నారు. ప్రజల కోసం పుట్టిన ఈ పార్టీకి ప్రజల అండదండలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొర్లపాటి రాము, విల్లూరి రాము, కేసూరి తదితరులు పాల్గొన్నారు.






# దివ్యాంగులకు మనోధైర్యాన్ని అందించాలి

- ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప



**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 29 :** దివ్యాంగులకు చేసే గొప్పసాయం మనోధైర్యాన్ని అందించడమే అని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి దివ్యాంగ పిల్లలకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని, దివ్యాంగులకు సంక్షేమ పథకాల అమలుతో పాటు వారికి అవసరమయ్యే ఇతర సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందుబాటులో భవిత కేంద్రాలు ఉన్నాయని, వీటిలో ప్రత్యేక శిక్షణ పొందిన అర్హత గల నిపుణులు, బోధకులు ఉంటారన్నారు. అనంతరం వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్రెయిలీ కిట్స్, వినికిడి యంత్రాలు, వాకింగ్ ఎల్బో స్టిక్, రోలేటర్ లను దివ్యాంగ పిల్లలకు ఎమ్మెల్యే చినరాజప్ప పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్
తుమ్మలపల్లి రామస్వామి (బాబు), భారతీయ జనతా పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ విత్తనాల వెంకటరమణ, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు, ఎంపీడీవో డి. శ్రీలలిత, సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి. వేణుగోపాలరావు, జిల్లా సిఎంఓ చామంతి నాగేశ్వరరావు, పెద్దాపురం సామర్లకోట మండల విద్యాశాఖాధికారులు ఈరంకి ప్రభాకర శర్మ,వి.ఆర్.కె. చౌదరి, వై. శివరామకృష్ణయ్య, పి. పుల్లయ్య, భవిత ఉపాధ్యాయులు బి. దుర్గాప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాట

**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 29** :మండలంలోని పెదరాయుగూడెం పంచాయతీలోని వెంకటాపురం గ్రామంలో గల గ్రామ ఆర్.ఎస్.నెంబర్147లో య18.00 గుంటల భూమి నందు మామిడి తోట కలదు. అట్టి మామిడి తోటలో సుమారుగా 350 నుంచి 400 మామిడి చెట్లు కలవు.ఆర్ అండ్ ఆర్ అధికారి ఐటీడీఏ కేఆర్ పురం వారి ఆదేశాల ప్రకారం అట్టి మామిడి తోటలో గల ఫల సాయం విషయమై ప్రభుత్వ నిబంధనల మేరకు ఉద్యానవన శాఖ అధికారి జీలుగుమిల్లి వారి సమక్షంలో పెదరాయుగూడెం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 2వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వేలం పాట ఉంటుందని,ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కుక్కునూరు తహశీల్దార్ రమేష్ బాబు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అన్నదేవరపేటలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 29:**
43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్నదేవరపేటలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ కి పూల మాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. 43 వసంతాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీకి వెన్నంటి ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తల త్యాగాలను గుర్తించి వారికి శాలువాలు కప్పి తెలుగుదేశం పార్టీపై అభిమానాన్ని చాటు కోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూచిపూడి హనుమంతరావు, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, తొండేపు భరత్, కూచిపూడి సూర్యతేజ, కూచిపూడి నరేంద్ర, రేగడమిల్లి పండు, జిట్టిమోలు రామకృష్ణ, పెనుగొండ బంగారు బాబు, తాత శ్రీను, పేరూరి రమణ, పోలోతు రాజు, కూచిపూడి శివ

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గోకవరం, పెన్ పవర్, మార్చి 29** : తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రం గోకవరంలో శనివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఠాణా సెంటర్లో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,పార్టీ నుంచి స్థాపించి అతితక్కువ కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కిందని, తెలుగుదేశం పార్టీతోనే బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గాజింగం సత్తిబాబు,గునిపె భరత్,పాలూరి బోసుబాబు, బత్తుల సత్తిబాబు,ఆచంట రాజు,మచ్చా మోహన్, పసుమర్తి బుజ్జి,రాయవరపు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 29:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయాన్ని సందర్శించే భక్తులకు ముందు పురుషుని రూపం వెనక స్త్రీ రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. శనివారం ఆలయ సన్నిధిలో ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామి వారికి విశిష్ట పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విజయవాడకు చెందిన ఎ. ఎస్ .ఎస్ వి. వి. శేషగిరిరావు, భాగ్య లక్ష్మి దంపతులు అన్నదాన పథకానికి ఆన్లైన్ ద్వారా 10,116 రూ విరాళం సమర్పించారు. అలాగే
మంగళగిరి చెందిన జగన్నాథ మాధవ కిరణ్ అన్నదాన పథకమునకు 5,116 రూ, విరాళం అందించారు. వీరిని ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారి దత్తు స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

# రసధుని ఉగాది కవితల పోటీలో కవి యన్.కె కు ప్రత్యేక బహుమతి



**పెనుమంట్ర(పెనుగొండ), పెన్ పవర్, మార్చ్ - 29 :** పాలకొల్లు లోని ప్రముఖ సాహితీ సంస్థ శ్రీ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్ర స్థాయి లో జరిగిన కవితల పోటీలో స్థానిక ప్రముఖ కవి, రచయిత యన్.కే. నాగేశ్వరరావు మాస్టారు కవిత కి ప్రత్యేక బహుమతి లభించింది.పన్నెండో ఏట నుండి రచనలు చేస్తున్న నాగేశ్వరరావు రచనలు ఈ 50 ఏళ్లలో సుమారు అన్ని తెలుగు పత్రికల్లో వేలాదిగా ప్రచురణ జరిగాయి.వందలాది కథలు, కవితలకు వివిధ పత్రికలు, సంస్థల నుండి వందకు పైగా బహుమతులు అందుకున్నారు.2017 లో ప్రభుత్వ ఉగాది పురస్కారం పొందారు.

పాలకొల్లు రసధుని కవితా బహుమతిని ఆదివారం ఉగాది సందర్భంగా జరిగే కవితా సభలో
నాగేశ్వరరావు అందుకోనున్నారు.

ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాస్టారు ను పలువురు రాష్ట్ర, జిల్లా, మండల, స్థానిక ప్రముఖులు, సాహితీ పరులు అభినందించారు.

# మండలంలో గ్రామదేవతల తీర్థ , జాతర మహొత్సవములు.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 29:**మండల పరిధిలోని గ్రామాల్లో గ్రామదేవతల జాతర మహొత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. లింగంపర్తి, సిరిపురం గ్రామాలలో ఆలయ కమిటీ సభ్యులు శనివారం శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి తీర్థ మహొత్సవములు సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కొత్త అమావాస్య రోజున అమ్మవారి తీర్థ మహొత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో భక్తులతో పాటు ,చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరిస్తారని అన్నారు.ఈ తీర్థ మహొత్సవంలో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా ప్రముఖులను సత్కరించిన అడబాల





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :**తెలుగువారి తొలి పండుగ ఉగాదిని స్వాగతిస్తూ జనసేన పార్టీ నగర శాఖ ఉపాధ్యక్షులు, దిశ కమిటీ సభ్యులు అడబాల సత్యనారాయణ తన మిత్రులైన నాగడముడి సత్యనారాయణ, పోలిశెట్టి రవి తేజలతో నగర ప్రముఖులను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సామాజిక సేవకులు దూసర్లపూడి రమణ రాజు, జమ్మలమడక రామమోహనారావు,అడబాల రత్న ప్రసాద్, పెమ్మనబోయిన నాగేశ్వరరావు, 91సార్లు రక్తదానం చేసిన పోలిశెట్టి తాతీలు, రాష్ట్రపతి నుండి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న పరస సత్యనారాయణ,యోగ గురువులు శ్రీ చక్రవర్తి గురూజీ, ప్రముఖ నృత్య కళాకారిణి జాహ్నవి తదితరులను కలిసి వారిని దుశ్శాలువతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీసూర్యదేవాలయం ద్వారబంధమునకు 54 వేలు విరాళమిచ్చిన దాత



**గోకవరం, పెన్ పవర్, మార్చి 29 :** సూర్యపీఠం ట్రస్టు ఆధ్వర్యంలో గోకవరంలో నిర్మితమవుతున్న శ్రీసందబాలాజీ సూర్యదేవాలయ ద్వారబంధ నిర్మాణానికి శనివారం స్థానికులైన విశ్రాంత అధ్యాపకులు పిల్లంగోరు పాపారావు 54 వేల రూపాయలు విరాళం అందించారు.
ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా సూర్యపీఠం స్థలదాత అక్షింతల రాజా ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ గతంలో పాపారావు మాస్టారు పీఠం నిర్మాణమునకు 25 వేల రూపాయలు, ప్రస్తుతం ద్వారబంధమునకు 54 వేల రూపాయలు మొత్తం 79 వేల రూపాయలు ట్రస్ట్ కు విరాళం రూపంలో అందించినట్లు తెలిపారు. హైందవ ధర్మ రక్షణే ప్రధాన ధ్యేయంగా నిర్విరామ కృషితో కొనసాగుతున్న సూర్యపీఠం ట్రస్ట్ సేవలు గుర్తించినటువంటి హిందూ సోదరులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.సత్సంకల్పాలు సర్వదా సర్వేశ్వరానుగ్రహంతో సఫలీకృతం అవుతాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నంగినీడి రాంబాబు,గుర్రాల వెంకటేశ్వరరావు,మార్నిడి రంగబాబు,పచ్చిపులుసు సాయి, విప్పర్తి నాగార్జున,కింతాడ సిద్దు, అమరపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- కార్యకర్తలకు స్వీట్లు పంచిన గ్రామ అధ్యక్షులు మెర్ల నాగేశ్వరరావు.





**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 29:**మండలంలోని ర్యాలి గ్రామం ఆటో సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ జెండా స్థూపం వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు మెర్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు నడుమ తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ ఎంతోమందికి మార్గదర్శినిగా నిలిచిందని అటువంటి పార్టీలో నేను ఒక కార్యకర్తగా ఉండడం చాలా సంతోషదాయకమని కష్టకాలంలో పార్టీని వీడకుండా పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్క కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతి ఒక్క కార్యకర్తకు స్వీట్ ని తినిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 29 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదివేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,17,930, అన్నదాన విరాళాల ద్వారా రూ. 44,117, కేశఖండన ద్వారా రూ. 560, తులాభారం ద్వారా రూ. 50, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 13,665, మొత్తం రూ. 1,76,322 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు నాలుగు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన




**గోకవరం, పెన్ పవర్, మార్చి 29 :** మండలంలోని వీర్లంక పల్లి గ్రామంలో గల బాలికల పాఠశాల నందు శనివారం ఫోక్సో చట్టంపై రాజమహేంద్రవరం ఫస్ట్ అడిషినల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం జగదీశ్వరి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం నుంచి ఏవిధంగా బాలికలు రక్షింపబడాలో సూచనలు అందించారు .విద్యార్థినిలకు ఫోక్సో చట్టం మీద ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి గోకవరం ఎస్ఐ వీఎస్వీ పవన్ కుమార్, సిబ్బంది , గ్రామ పెద్దలు స్కూల్ ప్రిన్సిపల్, టీచర్లు ఐసిడిఎస్ ఉద్యోగులు జి ఎం ఎస్ కే లు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎఫ్ ఎల్లప్పుడూ ప్రజా పక్షమే

- ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ సదస్సు లో ఎమ్మెల్సీ ఐవి




**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చరిత్ర లో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్ ) ఎల్లప్పుడూ ప్రజా పక్షమే వహించిందని ఎమ్మెల్సీ ఐవి పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం కాకినాడ యుటిఎఫ్ హోం లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో "శాసనమండలి – పిడిఎఫ్ పాత్ర" అనే అంశంపై సదస్సు జరిగింది.

యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐవి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. 2007 లో ఆంధ్రప్రదేశ్ లో శాసనమండలి పునరుద్ధరణ జరిగిన తరువాత పిడిఎఫ్ తరపున చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్, రామిరెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యం, డా. గేయానంద్, ఎంవిఎస్ శర్మ వంటి వివిధ రంగాల నిపుణులు , విద్యావంతులు 13 మంది 17 సార్లు ప్రజా పక్షాన నిలబడ్డారని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం శాసనమండలి ఏర్పడినప్పటి పరిమితుల ఉన్నాయన్నారు.చట్ట ప్రకారం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పిడిఎఫ్ సభ్యులు ప్రజా ఉద్యమాల డిమాండ్లను, వివిధ ప్రజా పక్షాల కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళడంలో క్రియాశీలపాత్ర పోషించారన్నారు. అదేవిధంగా పార్లమెంటరీ రంగంలో విలువలను నిలబెట్టడానికి పిడిఎఫ్ సభ్యులు ఆచరించిన నడవడిక స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు.పిడిఎఫ్ ఎల్లప్పుడూ ప్రజా పక్షమే అని గర్వంగా చెప్పుకోవచ్చన్నారు.

సదస్సు కి ముందుగా దువ్వ శేషబాబ్జీ రచించిన నవ సమాజం కోసం పుస్తకాన్ని రిటైర్డ్ లెక్చరర్ కట్టా కృష్ణారావు పరిచయం చేసారు.తూర్పుగోదావరి జిల్లా శ్రామిక వర్గ పోరాటాల చరిత్రే ఈ పుస్తకమని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి, సామ్రాజ్యవాద వ్యతిరేకతో పాటు భూస్వామ్య, జమీందారీ దోపిడీలపై తిరుగుబాటు బావుటా ఎగురవేసి ఉందన్నారు.మట్టిలో మాణిక్యాలు వంటి సామాన్యులు అసామాన్యమైన సాహసాలు త్యాగాలు ఏవిధంగా చేసారో ఈ పుస్తకంలో ఉన్నాయని, సమాజ మార్పు కోరే ప్రతి ఒక్కరూ నవ సమాజం కోసం చదవాలన్నారు.

ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల చిత్రపటానికి ఐవి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దూసర్లపూడి రమణ రాజు, పుస్తక రచయిత దువ్వ శేషబాబ్జీ, ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

సదస్సు కి సిహెచ్.వి.రమణ ఆహ్వానం పలుకగా ఎమ్.వి. సాయిరాం వందన సమర్పణ చేశారు.

## గిరిజన ప్రాంతంలో అక్రమ కలప రవాణా కట్టడి చేయాలని గిరిజనుల ఆందోళన.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 29:** మండల పరిధి మర్రివీడు గ్రామపంచాయతీ పరిమితడక గిరిజనులు అడవి తల్లిని కాపాడాలని పోరాటం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిమితడక గిరిజన ప్రాంతం నుండి అటవీ సంపదను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలని కోరుతూ గిరిజనులు ఆ గ్రామంలో శనివారం ఆందోళన చేపట్టారు. ఎటువంటి సంబంధం లేకపోయినా మాపై కేసులు బనాయించి గిరిజనులమైన మాపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులపై పెట్టిన తప్పుడు కేసులను విరమింప చేయకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని అప్పటికి న్యాయం జరగకపోతే అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లి వినతి పత్రాన్ని అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మరివీడు గ్రామ సర్పంచ్ నాని శెట్టి శంకురమ్మ, నాని శెట్టి లోవరాజు, మూలపర్తి రాంబాబు, నాగులపల్లి సంకురు, మడవాడ అమ్మాజీ, నాని శెట్టి సత్తిబాబు, నాగులపల్లి అర్జున, సోమల సూర్యారావు, బంటుపల్లి చిలకమ్మా, కూడా రాజులమ్మ, సాదే వీరమ్మ, బంటుపల్లి వెంకయ్యమ్మ, ముచ్చర్ల రవణమ్మ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల అప్రమత్తత తోనే ప్రమాదాలు నష్టాలు నియంత్రణ సాధ్యం



- కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు
- విపత్తుల నియంత్రణ పై మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :**ప్రకృతి విపత్తుల గురించి హెచ్చరికలు జారీ చేసినపుడు ప్రజలు అప్రమత్త వహించి, విపత్తు నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం చేపట్టే సహాయ, రక్షణ కార్యక్రమాలకు సహకరించడం ద్వారా ప్రమాదాలను,నష్టాలను నివారించవచ్చునని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు తెలిపారు.

శనివారం ఉదయం తాళ్ళరేవు మండలం, పిల్లంక గ్రామ శివారు కొత్తలంక గ్రామములో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో వరదలు, తుఫానులు వంటి విపత్తులు ఎదురైనపుడు వివిధ శాఖలు చేపట్టే రక్షణ, సహాయ కార్యక్రమాలు, విపత్తుల సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ యంత్రాంగానికి అందిచాల్సిన సహకారం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.మల్లిబాబు టీమ్ లీడర్ గా, శ్రీ పి.వేణు గోపాలరావు, అదనపు ప్రాజెక్టు సంచలకుల, సమగ్ర శిక్ష అభియాన్, కాకినాడ వారు నోడల్ అధికారిగా వ్యవహరించారు.ఈ మాక్ డ్రిల్ లో ఎస్.డి.ఆర్.ఎఫ్ , అగ్నిమాపక సబ్బంది, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, పశుసంవర్ధన, ఆర్ అండ్ బి, ట్రాన్సుకో, ఇరిగేషన్, పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, పౌర సరఫరాలు, రవాణా, ఐసిడిఎస్, సమాచార శాఖ అధికారులు పాల్గొని వారి వారి శాఖల ద్వారా పాటించే అప్రమత్త, విపత్తు నియంత్రణకు చేపట్టే రక్షణ, సహాయ పునరావాస కార్యక్రమాలను ప్రదర్శనా పూర్వకంగా కొత్తలంక గ్రామస్తులకు వివరించారు. నాలుగు ఈవెంట్లు నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ కు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై, ఉత్సుకతతో తిలకించి అవగాహన పెంపొందించుకొన్నారు. అలాగే ప్రజలు వివిధ అంశాలపై ఆశక్తితో అడిగిన అంశాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు.

ఈ మాక్ డ్రిల్ లో తాళ్లరేవు తహశిల్దారు పితాని త్రినాధరావు, ఎంపిడిఓ కె. సత్యనారాయణ, ఎస్.డి.ఆర్.ఎఫ్. ఆర్ ఎస్సై రఘు, యేసుబాబు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, డా. ఆర్. ఈశ్వర్ కుమార్, మెడికల్ ఆఫీసర్, తాళ్ళరేవు, డి. బ్రహ్మ వేద, అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ, తాళ్ళరేవు, ఎం. సూరిబాబు, డిప్యూటీ తహసిల్దార్, తాళ్ళరేవు, %+ూం% రామకృష్ణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తాళ్ళరేవు, పలు ప్రభుత్వ శాఖ అధికారులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. శ్రీమతి సునీత గంగాధర్, స్థానిక మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమాన్ని తిలకించి ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ప్రయోజనదాయకమని తెలిపారు.

## శాంతి సహనం కోల్పోవడంతో ఎన్నో అనర్థాలు

- పీఠాధిపతి ఉమర్ ఆలీషా
- ఘనంగా విశ్వగురు ఉగాది పురస్కారాలు ప్రధానం



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :** శాంతి సహనం కోల్పోవడం ద్వారా మానవ జీవితంలో ఎన్నో అనర్థాలు దారితీస్తాయని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఉద్బోధించారు. ఈ రెండింటి వల్ల సమస్యలకు మూలకారణంగా ఉంటుందని ఆయన హితోపదేశం చేశారు. శనివారం కాకినాడలోని ఓ హెూటల్ లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ 2025 ఉగాది పురస్కాలను ఆయా రంగాల్లో నిష్ణాతులైన సుమారు 25 మందికి ఉమర్ అలీషా, విశ్వగురు ఫౌండేషన్ సీఈవో సత్యవోలు రాంబాబుల ఆధ్వర్యంలో వీటిని ప్రదాన చేశారు.

ఈ సందర్భంగా ఉమర్ అలీషా మాట్లాడుతూ సమాజం వినాశనం వైపు కాకుండా వికాసం వైపు వెళ్లాలని సూచించారు. మానవసేవే మాధవ సేవ అని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అలాగే పకృతిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఏడాదికి మూడు మొక్కలను నాటాలని చెప్పారు. కష్టాన్ని అధిగమించి సాగితే విజయాలు వస్తాయని ఉమర్ ఆలీషా చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ఆయా రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని అభిలాషించారు.వివిధ రంగాల్లో నిష్ణాతులైన కొండా నరసింహారావు, తంగిశెట్టి మధుసూదనరావు, వింజరపు జనార్ధనం, డాక్టర్ రవికుమార్ చింత, పితాని త్రినాధరావు, డాక్టర్ కె మురళీకృష్ణ వింజరపు వెంకట సుబ్బారావు, ప్రగళ్లపాటి కనకరాజు, డాక్టర్ మాచవరం వెంకటేశ్వర్లు, ఏవివి జగన్మోహన్రావు, ఎర్రవాడ జగన్మోహన్రావు, ర్యాలీ సత్యనారాయణ, డాక్టర్ వరదానపల్లి కాశీ, బాణాల దుర్గాప్రసాద్, ఎం రాధా, పోలిశెట్టి వెంకట దుర్గాప్రసాద్, చింతపల్లి వెంకటరెడ్డి, గుత్తికొండ మణి మాధురి, అలమండ ప్రసాద్, కుంచర్ల విజయభాస్కర్, బల్లా శ్రీనివాసరావు, కాంద్రు రాజా శ్రీదేవి, డాక్టర్ చేపా శ్రీనివాసరావు, నూతలపాటి ఫణి శ్రీ, పిల్లారిశెట్టి రాజేశ్వరి, కావలిపురపు బాలకృష్ణలు ఈ అవార్డులు అందుకున్నారు. వీరిలో సుమారు ముగ్గురు ఈ కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల రాలేనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్ వీర శంకర్, ఈవెంట్ చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ, పైడికొండల కిషోర్ కుమార్, కేవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉగాది పురస్కార గ్రహీతలు ప్రసంగించారు.

## మలకపల్లిలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 29:**
మలకపల్లి గ్రామంలో తహసీల్దార్ మోహన భారతి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ ఏరియాలోని అంగన్వాడీ సెంటర్ 118 లో అవగాహనా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంపై పలువురు అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కామేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు, విఆర్వో ప్రకాష్, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు హాజరయ్యారు.

## పేదల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

43 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కొండబాబు, జ్యోతుల నవీన్





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :**పేదవారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నిస్వార్ధమైన కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు,జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు.కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ 43 వసంతాల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనసభ్యులు వనమాడి కొండబాబు, మాజీ మంత్రివర్యులు సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం

మా తెలుగు తల్లికి గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేసారు. అనంతరం సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, కాకినాడ అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువర్ సీనియర్ నాయకులు నాయకురాలును సత్కరించి మెమొంటో అందజేశారు.ఆ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగువారికి గుర్తింపు, గౌరవం నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతో వచ్చాయని, తెలుగుదేశం పార్టీ పెట్టిన వేళా విశేషం చాలా గొప్పదని, అందుకే తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ ఎదిగిందని, 1982 మార్చి 29న ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకుని 44 వ ఆవిర్భావ వేడుక జరుపుకోవడం మనందరికీ ఆనందదాయకమని అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చారని, బలహీన వర్గాలకు పక్కా గృహాలు,పెన్షన్లు, జనతా వస్త్రాలు, కిలో రెండు రూపాయలకే బియ్యం ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టారని కొండబాబు పేర్కొన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నిస్వార్థ కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితంలో వెలుగు నిలుపుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలుతో ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చారని, అదే స్ఫూర్తితో చంద్రబాబు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పాలన కొనసాగిస్తున్నారని కోటిమంది సభ్యులతో, కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు.చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజల దేవుళ్ళ నినాదంతో, ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ కల్పించాలని ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని, పేదవాడి ఆర్థిక తోడ్పాటు కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయులు అన్న ఎన్టీఆర్ అని, రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టివేయబడినప్పటికీ సీఎం చంద్రబాబు అభివృద్ధిని సంక్షేమాన్ని కొనసాగిస్తూ రాష్ట్రన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకె శ్రీనివాస్ బాబా, కలగా శివరాణి, గ్రంధి నారాయణరావు, సుంకర తిరుమల్ కుమార్, కొండమూడి సత్యనారాయణ, నృసింహదేవర విశ్వనాథం, ఎంఏ తాజుద్దీన్, కొల్లాబత్తుల అప్పారావు,ఎం.డి జిలాని, ఒమ్మి బాలాజీ, ఎస్కె రహీం, సీకోటి అప్పలకొండ, ఎండీ ఖాన్, గుజ్జు దుర్గ బాబు, వడిసెల దాలమ్మ, కొప్పనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, అంబటి చిన్న, పసగడుగుల శేషగిరిరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, పేరుమల బలరాం, గుమ్మల్ల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కి ఘన నివాళి



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 29:**మండలంలోని తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నామా కొండబాబు యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరపబడ్డాయి. కార్యక్రమంలో భాగంగా అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచారు. పార్టీ కోసం, రాష్ట్ర ప్రజల కోసం, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్టీఆర్ చేసిన కృషిని కార్యక్రమంలో మన్నన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దన రాధాకృష్ణ, తిరుమలశెటి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే పంతం నానాజీ దంపతులు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :**కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ గంగాలమ్మ తల్లి దర్శనానికి రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కుటుంబ సమేతంగా వెళ్ళి సారె పెట్టి మొక్కు తీర్చుకున్నారు.ఈ సందర్భముగా ఆయన ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా, నియోజకవర్గం అభివృద్ధి చెందేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు,జనసైనికులు పాల్గొన్నారు.

## వాడ వాడల రెపరెపలాడిన తెలుగుదేశం జెండా

- ఘనంగా 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- టీడీపీ నాయకులు నులుకుర్తి



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :** 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలంలో చీడిగ,ఇంద్ర పాలెం, వలసపాకల,రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కార్యాలయం వద్ద,

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాలలోజరిగిన 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నులుకుర్తి వెంకటేశ్వరరావు నాయకులు కార్యకర్తలతో కలిసిపాల్గొని 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.చీడిగ గ్రామంలో మాజీ సర్పంచ్ పితాని అప్పన్న ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ కార్యక్రమంలో నులుకుర్తి పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు 'అన్న' నందమూరి తారకరామారావు 29 మార్చి 1983లో పార్టీని స్థాపించడం జరిగిందన్నారు.తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా.

తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా.

తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా.

తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా. తెలుగుదేశం పార్టీ జెండా అని నులుకుర్తి పేర్కొన్నారు.దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందన్నారు. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని నులు కుర్తి వెంకటేశ్వర పేర్కొన్నారు.

కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని నులుకుర్తి ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావు తో పాటు దేవు వెంకన్న, గీశాల వెంకటేశ్వరరావు, దమ్ము నూకరాజు, మల్లంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నూతన ఉత్తేజాన్ని నింపాలి.



**ఎస్ ఐ ఓ ఆద్వర్యంలో వేడుకలు.**

**మండపేట. పెన్ పవర్. మార్చి 29 :** స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్ ఐ ఒ) ఆధ్వర్యంలో ఉగాది విశ్వావసు తెలుగు నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు .పాఠశాల, కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు .మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ కు గ్రీటింగ్స్ అందజేశారు. చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి కు శుభాకాంక్షలు తెలిపారు.వివిధ ప్రముఖ రాజకీయ వేత్తలకు, వీ ఆర్ ఓ లు పోలీసు లకు శుభాకాంక్షలు తెలిపి గ్రీటింగ్ కార్డు లు అందజేశారు.

దీన్ని పురస్కరించుకుని నగర( ఎస్ ఐ ఓ) అధ్యక్షులు తల్హా మాట్లాడుతూ ఈ ఉగాది ప్రజలలో నూతన ఉత్తేజాన్ని నింపే విధంగా జరుపుకునే వేడుక అని పేర్కొన్నారు. ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమన్నారు. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు.

తమ సంస్థ ఎస్ ఐ ఓ అసతలనివ్వరిచయం చేశారు. నేటి సమాజం కొరకు యువకుల్లో, విద్యార్థుల్లోనిజమైన ధార్మిక జ్ఞానాన్ని అవగాహన కల్పించడానికి కృషి చేయాలని కోరారు.నైతిక విలువలతో దుర్మార్గులకు వ్యతిరేకంగా పోరాటం చేయలన్నారు. విద్యా వ్యవస్థలో నైతిక విలువలను ప్రోత్సహించడానికి విద్యార్థుల ప్రతిభను పెంపొందించడానికి ఎస్ ఐ ఓ కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థులకు, యువకులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# కోటమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సుభాష్ .

**కె గంగవరం పెన్ పవర్ మార్చి 29:** కె గంగవరం మండలం కోట గ్రామంలో కోటమ్మ తల్లి అమ్మ వారిని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటమ్మ తల్లి అమ్మవారి తీర్థం.

కె గంగవరం మండలం కోట గ్రామంలో గ్రామ దేవత అయిన శ్రీ కోటమ్మ తల్లి అమ్మవారి జాతర శుక్రవారం రాత్రి గరగ నృత్యాలు ,కోయ డాన్సులు, బ్యాండ్ మేళం,డిజే, కేరళ డపులతో ఘనంగా నిర్వహించారు అనంతరం శనివారం అమ్మవారి తీర్థం జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కుబడులు కానుకలు సమర్పించి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు క్యూలైన్లు ఏర్పాటు చేసి క్యూలైన్ లో భక్తులకు పంపించి అమ్మవారి దర్శనం కల్పించారు.తాతపూడి రమేష్ పులిహోర ప్రసాదం పంపిణి చేసారు.





## సానా కార్యాలయంలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 29 :**ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతులు,ఎంపీ అనుచరులు, క్యాంప్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ వేడుకను ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ 43 ఏళ్ల ఘన ప్రస్థానాన్ని చూపించే ప్రత్యేక వీడియోను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నేతలు పార్టీ విజయయాత్ర, ప్రజాసేవపై ప్రసంగించారు.ఈ వేడుకలో

కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వేంకటేశ్వరరావు (కొండబాబు),

కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబీ)

టిడిపి నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు,టిడిపి సీనియర్ నేతలు నులుకుర్తి వేంకటేశ్వరరావు,

గంధం పల్లంరాజు (అమలాపురం),

శ్రీ తోట నవీన్(మాజీ జెడ్పి ప్రతిపక్షనేత),అరిగెల శ్రీనివాస్ (బున్ని)మాజీ డిప్యూటీ మేయర్, సుంకర తిరుమల కుమార్ (మాజీ టీడీపీ నగర అధ్యక్షులు)

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా,

చింతపల్లి అర్జున్,బీజేపీ నాయకులు కొక్కిలిగడ్డ గంగరాజు, కర్రి సత్యన్నారాయణ రాజు

సానా సతీష్ బాబు ఫౌండేషన్ అధ్యక్షులు తలాటం హరీష్, వెదురులంక సుబ్బరాజు,న్యూటన్ ఆనంద్,మీసాల రాజు ,మాజీ కార్పొరేటర్లు గుత్తుల రమణ, పలివెల త్రిమూర్తులు,దశరథ్, పేరాబత్తుల లోవబాబు, పనసపాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్, చలపతి, రాయుడు అనిల్, దేవు వెంకన్న, బోళ్ల కృష్ణ మోహన్ టీడీపీ సినియర్ నాయకులు, దయన రాంప్రసాద్ టీడీపీ జిల్లా కార్యదర్శి,మండల కార్యదర్శి కాల శ్రీను,జిజిహెచ్

అభివృద్ధి కమిటీ మెంబెర్ మేకా లక్ష్మణమూర్తి తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– సంబరాలు చేసుకున్న టీడీపీ శ్రేణులు**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 29 :**

టిడిపి పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు నియోజవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు టిడిపి పార్టీ కార్యాలయం వద్ద కాకినాడ పార్లమెంటరీ టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు మరియు సిబిఎన్ ఆర్మీ నియోజకవర్గ కోఆర్డినేటర్ యళ్ళ జగదీష్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. ముందుగా టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు స్మరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. అనంతరం మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటను ఆలపించారు. అనంతరం నాయకులకు,కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే గజ్జనపూడి గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి పల్లా గోపి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కేకు కట్ చేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాకపల్లి లో గ్రామ సర్పంచ్ రో0గల నాగేశ్వరరావు, కుర0దాసు అప్పలరాజు, గోగాడ చినబాబు ఆధ్వర్యంలో టిడిపి పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు











# అదృశ్యమైన విద్యార్థుల ఆచూకీ లభ్యం

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 29:**
తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను పోలీసులు 24 గంటలు గడవకుండానే తెలుసుకున్నారు. ఆలమూరు ఖండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోగా ఐదు రోజులైనా వారి ఆచూకీ ఎక్కడా దొరకకపోవడంతో తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన వారిలో ఇద్దరు బాలికలు,నలుగురు బాలురులు కాగా ఎనిమిదవ తరగతి చదువుచున్న కొమరగిరి కరుణ(14),గంధం సత్యనారాయణ (13),ఏడవ తరగతి చదువుచున్న మర్రి సంతోష్(14),కొమరగిరి మాధురి(12),ఆరవ తరగతి చదువుచున్న కొమరగిరి పృధ్వీవర్మ (12),కొమరగిరి పండు(12)లు ఉన్నారు. ఒకేసారి ఆరుగురు విద్యార్థులు అదృశ్యం కావడం సంచలనం సృష్టించింది. దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై అశోక్ గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం పి.గన్నవరంలో విద్యార్థుల ఆచూకీ లభ్యం కావడంతో సిఐ విద్యాసాగర్ బృందం విద్యార్థులను గుర్తించి అమలాపురం ఎస్పీ కార్యాలయానికి తరలించినట్లు స్థానిక ఎస్సై అశోక్ తెలియజేశారు. ఎస్పీ



కార్యాలయం వద్ద సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి పోలీసులు తల్లిదండ్రులకు విద్యార్థులను అప్పగించారు. విద్యార్థుల జాడ కనుక్కోవడానికి కృషి చేసిన మీడియాకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బడుగు బలహీన వర్గాలకు గుర్తింపునిచ్చిన పార్టీ తెలుగుదేశం

- 6వ డివిజన్ ఇంచార్జ్ పోలిపల్లి



**కాకినాడ. పెన్ పవర్ మార్చి 29 :** నగర శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆదేశాల మేరకు ఆరవ డివిజన్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు డివిజన్ టీడీపీ ఇంచార్జ్ పోలిపల్లి జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలిపల్లి జగన్ మాట్లాడుతూ పేదలకు బడుగు బలహీన వర్గాలకు గుర్తింపునిచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అన్న ఎన్టీఆర్ అందించిన సంక్షేమ పథకాలే నేటికీ కొనసాగుతున్నాయని పేదలకు పట్టెడన్నం పెట్టాలని ఉద్దేశంతో కిలో రెండు రూపాయలు పథకాన్ని ఆనాడు ఆయన ప్రవేశపెట్టారని అన్నారు. ఎస్సీ బీసీ వెనుకబడిన వర్గాలకు అన్ని విధాలుగా ప్రోత్సహించి వారి సంక్షేమాన్ని ఉన్నతిని చూసుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వ అసమర్థత వల్ల దివాలా తీసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని త్వరలోనే ఆయన ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ లోని అన్ని హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మణరావు, కొండ, నాగరాజు బాలకృష్ణ ,దారా ప్రసాద్, ఉమా, తాజుద్దీన్, దయామణి ,బాబులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేసిన మహనీయుడు ఎన్ టి ఆర్

డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



**కాకినాడ. పెన్ పవర్ మార్చి 29 :** తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా పరిషత్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తదుపరి పార్టీ ఆఫీసులో ఉచిత మధుమేహ పరీక్షలు రక్తపోటు పరీక్షలు చేయడం జరిగింది. అలాగే పార్టీ ఆఫీసులో సేవలందిస్తున్న వీరభద్రరావు అఖిల్ వీరికి చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు మన అన్న నందమూరి తారక రామారావు అని తెలియజేశారు కార్యక్రమంలో సతీష్ కిరణ్ కుమార్ డాక్టర్ బాబు, సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు,శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బాలాజీ, నాగమణి శ్యామల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ కు చర్యలు.



**మండపేట. పెన్ పవర్.మార్చి 29:** మండపేట పురపాలక సంఘం పరిధిలో దోమలు నివారణకు చర్యలు చేపట్టినట్లు మునిసిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఎంఎల్ఆయిల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పట్టణం లో గల 30వార్డుల మేజర్ మైనర్ డ్రైన్లలో ఎంఎల్ ఆయిల్ ను పిచికారి చేస్తారని తెలిపారు. ప్రజలు దోమల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వార దోమల పెరుగుదలను నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు,శానిటేషన్ సెక్రెటరీ లు, మెస్త్రీ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## టి డి పి ఆవిర్భావ దినోత్సవం



**పెనుమంట్ర(భీమవరం), పెన్ పవర్,మార్చి -29:** భీమవరం టి డి పి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కార్యకర్తలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం మాజీ జడ్ పి టీ సి చుక్కా సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి పాటుపడండి...

- ఎంపీ పురందేశ్వరి..

**అనపర్తి,పెన్ పవర్, మార్చి 29:** ఇటీవల రాష్ట్రంలో జరిగిన మండల పరిషత్ అధ్యక్షులు ఉప ఎన్నికలలో
భారతీయ జనతా పార్టీ మొట్టమొదటిసారిగా కైవసం చేసుకున్న అనపర్తి నియోజకవర్గం లోని బిక్కవోలు మండల అధ్యక్ష పీఠాన్ని అధిరోహించిన ఎంపీపీ తేతలి సుమను రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, సోమ వీర్రాజులు అభినందించారు. ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి చక్రం తిప్పిన అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తనదైన శైలిలో రాజకీయం నేరపి అధికార పార్టీ సభ్యులు తిరుగుబాటు మలుపు తన వైపుకు తిప్పుకుని తద్వారా పీఠాన్ని దక్కించుకున్న రామకృష్ణారెడ్డిని వారు అభినందించారు. సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిన తీరును వారు అడిగి తెలుసుకున్నారు.
జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర లను కలిసి ఎంపీపీ తేతలి సుమ కృతజ్ఞతలు తెలిపారు. బిక్కవోలు మండల ఎంపీటీసీలు కొర్ల చక్రరావు,జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి, తొండాపు శాంతి శ్రీలక్ష్మి,చిన్నం వీరారాఘరెడ్డి, కేతా ఏసురత్నం, బండారు శివలు కలిసి అభినందనలు తెలియజేశారు. బిక్కవోలు మండల బిజెపి



ఎంపీపీ తేతలి సుమని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు నాగేంద్రలు ఎంపీపీ సుమను పూలమాల శాలువాలతో సత్కరించారు.
సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ శ్రీమతి దుగ్గుబాటి పురందేశ్వరి గారు,ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు,తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారు. లి
ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు.





**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 29:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీనూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంబరాన్ని అంటాయి. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం గ్రామాలతోపాటు, చుట్టుపక్కల గ్రామాలనుండి సుదూర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలి రావడంతో అమ్మవారి ఆలయం భక్తులతో కిట కిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, ముద్రగడ సతీమణి పద్మావతి అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాయానికి వచ్చిన భక్తులకు అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత సేనాపతి కన్నబాబు,కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ



కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వాడవాడలా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 29:** మండల పరిధి ఏలేశ్వరం పట్టణ, మండలం లోని రూరల్ గ్రామాల్లో వాడవాడలా టిడిపి పార్టీ దినోత్సవం తెలుగు తమ్ముళ్లు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 పూర్తయిన సందర్భంలో ఏలేశ్వరం పట్టణంలో పలు వీధుల్లో వేరువేరు వేడుకల వద్ద టీడీపీ శ్రేణులు టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అలాగే రూరల్ మండలంలోని మర్రివీడు, పరిమితడక, జె.అన్నవరం, రమణయ్యపేట, సి రాయవరం, లింగంపర్తి, తిరుమాలి, యర్రవరం, కొత్త యర్రవరం, పెద్దనాపల్లి, సిరిపురం, పేరవరం, భద్రవరం తదితర గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్ లు టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నేత నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి పార్టీ జెండాను ఎగురవేసి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాలాపన చేశారు. ఆయా గ్రామాల పెద్దలు, టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ గొప్పతనాన్ని చెప్తూ ఎన్టీఆర్ రాష్ట్ర ప్రగతి చేసిన సేవలను కొనియాడారు. ఆంధ్ర ప్రజల కు కిలో రెండు రూపాయల బియ్యం, ప్రజా సంక్షేమం కోసం పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి నిర్విరామంగా కొనసాగించిన ఘనత ఎన్టీఆర్ది అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, మాజీ జెడ్పీ టిఎంసి జ్యోతుల పెదబాబు, డాక్టర్ ఎస్ విజయబాబు, బదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, సూతి బూరయ్య, ఆరక్ రాజు, ఎస్జీవి సుబ్బరాజు, కోట్ల కృష్ణ, శిడగం రామకృష్ణ,వైభోగుల సుబ్బారావు, బూర్లు సత్తిబాబు తదితరులు తో పాటు వివిధ గ్రామాల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక .

ఇఫ్తార్ విందు లో తోట పృధ్వీ.



**మండపేట. పెన్ పవర్.మార్చి 29:** మతసామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతిక గా నిలుస్తాయని వైసిపి యువ నాయకులు తోట పృథ్వీరాజ్ పేర్కొన్నారు. వైసిపి మైనార్టీ నాయకులు సయ్యద్ రబ్బాని నేతృత్వంలో మండపేట అహలే సున్నత్ వల్ జమాత్ జామియా మస్జిద్ లో శనివారం నిర్వహించిన ఇఫ్తార్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు సయ్యద్ రబ్బాని,ఎండి గౌస్ ఆయనను దుశాలువ
తో సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ఆయన ఇస్తారులో పాల్గొన్నారు. పృథ్వీ మాట్లాడుతూ హిందూ ముస్లింలు ఐకమత్యంతో పండుగను నిర్వహించడం ఈ ప్రాంత ప్రాధాన్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. మతసామరస్యంతో అందరూ కలిసికట్టుగా ఉండడం ఎంతో మంచి పరిణామం గా పేర్కొన్నారు. మైనార్టీ లకు అండగా ఉంటామని చెప్పారు . అనంతరం ముస్లింలకు రంజాన్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ అమీర్ జదా సయ్యద్ మైనర్ బాబు, సయ్యద్ జవహర్ అలీ,షేక్ అసద్ , షేక్ జిలానీ, షేక్ ఇమ్రాన్, షేక్ గఫూర్ ,షేక్ సర్కార్, షేక్ మస్తాన్, సయ్యద్ ఫజల్, షేక్ రోహిత్,
వైసిపి నాయకులు సాధనాల శివ భగవాన్, తణుకు అశోక్, నియోజకవర్గం ఐటి విభాగం అధ్యక్షులు యరమాటి వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ముద్రగడ గిరిబాబు.



**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి:** మండల కేంద్రమైన కిర్లంపూడి లో వేంచేసియున్న నూకాలమ్మ అమ్మవారిని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సతీమణి పద్మావతి, నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ నూకాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఉగాది పండుగను ప్రజలు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఈ సందర్భంగా కోరారు. ఆలయానికి చేరుకున్న ముద్రగడ కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సాధరంగా ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గొల్లపల్లి కాశీ విశ్వనాద్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం పనిచేయాలి



మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని



**పెనుమంత్ర,పెన్ పవర్,మార్చి-29:**తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన, పార్టీని స్థాపించి అనతి కాలంలోనే రామరాజ్యాన్ని స్థాపించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రమైన ఆచంటలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక 48వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆచంటలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపించిన జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు కృషిని ఆయన కొనియాడారు. ఢిల్లీ వీధుల్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడాన్ని జీర్ణించుకోలేని ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పేదవాడికి కనీస అవసరాలు అయినా గూడు కూడు గుడ్డ అందించాలనే సంకల్పంతో అనేక సంక్షేమ పథకాల అందించిన రథసారథి ఎన్టీఆర్ అని కొనియాడారు, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నారు. ఐటీ సెక్టర్ ను అభివృద్ధిపరిచి విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ ప్రజల మన్నంలో పొందారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ఒక అద్వితీయమైన శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజవర్గ టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, మండల పార్టీ అధ్యక్షులు కేత మీరయ్య, జడ్పిటిసి ఉప్పలపాడు సురేష్ బాబు ఎంపీపీ దిగిమర్తి సూర్య కుమారి, బీరా నరసింహమూర్తి, గొడవర్తి శ్రీరాములు నెక్కంటి ప్రభాకర్, గణపతినీడి రామమోహన్, తమ్మినేడి ప్రసాద్, కేతా మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి:** కిర్లంపూడి మండలంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.

కిర్లంపూడిలో మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టౌన్ ప్రెసిడెంట్ మద్దాల మణికంఠ స్వామి టిడిపి నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి పథంలో దూసుకెళు -ందని, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, ఆళ్ళ నానాజీ, ఆళ్ళ శ్రీమన్నారాయణ, నీటి సంఘం డి సి వైస్ ప్రెసిడెంట్ శరకణం వీరబాబు, నీటి సంఘం అధ్యక్షులు తూము శ్రీరామ మూర్తి, రాపేటి గణేశ్వరరావు, ఉల్లూరి సత్యనారాయణ, మాదిరెడ్డి ప్రభాకరరావు, వార్డ్ మెంబర్లు సరిసే శివ, చదరం శ్రీను, దాడి బాబి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భూపాలపట్నం గ్రామంలో సర్పంచ్ వీరంరెడ్డి కాశిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీబాబు మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి కీర్తి పతాక ఎన్టీఆర్: గంగాధరరెడ్డి

**కవిటంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు**

**పెనుమంత్ర( పోడూరు ), పెన్ పవర్, మర్చి -29:** తెలుగు జాతి కీర్తి పతాక మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి జిల్లా లీగల్ సెల్ నాయకులు మేడపాటి గంగాధర్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం పోడూరు మండలం కవిటం వంతెన వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారు అన్నారు. రాష్ట్ర ప్రజల అండదండలతో ఆశీస్సులతో ఆయన ముఖ్యమంత్రిగా పేదల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు చేసి దేశంలోని అగ్రనేతగా ప్రజల మన్ననలు పొందారు అన్నారు. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ దశ దిశలో యాప్ యొక్క చేసిన ఘనత ఆ మహానేతకే దక్కింది అన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్న స్వామి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఊడిగా శ్రీనివాస్ రావు, నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎనీ టైం మందు.

- ఇదీ రాష్ట్ర దుస్తితి.
- జిల్లాలో ఎక్సైజ్ అధికారుల అవినీతి.
- దీపం వుండగానే చక్క దిద్దుకునే నైజం.
- ఫిర్యాదు చేసినా స్పందించడంలేదు.
- న్యాయ పోరాటం చేస్తా.
- కామన ఆవేదన.



**మండపేట. పెన్ పవర్. మార్చి 29:**రాష్ట్రాన్ని ఎనీ టైం మందు దొరికే రాష్ట్రం గా మార్చేశారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కా మన ప్రభాకరరావు విమర్శించారు. మండపేట కాంగ్రెస్ కార్యలయం లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ

ఇదీ రాష్ట్ర దుస్తితి అన్నారు.

జిల్లాలో ఎక్సైజ్ అధికారుల అవినీతి పెచ్చిపెరిగిందని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం హయంలో ఒక్క జగనే లిక్కర్ సొమ్ము కైంకర్యం చేస్తే... అప్పటి అధికారులకు ఒక్క రూపాయి లంచం దక్కేది కాదన్నారు. కూటమి అధికారం లోకి రాగానే ఎక్సైజ్ అధికారులు పంట పండిందన్నారు. చాలా మంది ఎక్సైజ్ అధికారులు వ్యసనపరులు వుంటారని విమర్శించారు. వీరు వ్యసనాల కోసం రోడ్డెక్కి మద్యం సిండికేటు గాళ్ళు తో కలిసి అందినకాడికి దోచుకుని అవినీతి చేస్తున్నారని అర్పించారు. వచ్చే సారి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చే అవకాశం లేదని గమనించిన ఎక్సైజ్ అధికారులు ఇప్పుడు

దీపం వుండగానే ఇల్లు చక్క దిద్దుకునే నైజం ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. తను మద్యం అక్రమాల పై

ఫిర్యాదు చేసినా స్పందించడంలేదనీ అర్పించారు. సోమవారం అమలాపురం లో కలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు. హైకోర్టు లో దీనిపై ప్రజా వ్యాజ్యం వేస్తానని చెప్పారు.

న్యాయ పోరాటం చేస్తానని పేర్కొన్నారు. మండపేట నియోజక వర్గంలో రాత్రి పగలు తేడా లేకుండా మద్యం షాపులు తెరిచి ఉంచుతున్నారని పేర్కొన్నారు. దీనికి తోడు బెల్ట్ షాపులు విచ్చల విడిగా వెలిశాయన్నారు. గుడి బడి తేడా లేకుండా షాపులు ఊరి మధ్యలో ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఊరు చివర ఉంటే ఇపుడు మండపేట సత్య శ్రీ రోడ్ లో సప్తగిరి ఎదుట షాప్ ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు.మహిళలు ఆందోళన చేస్తున్న పట్టించుకొని పరిస్థితి వుందన్నారు. నియోజక వర్గంలో కూటమి నాయకులు మద్యం సిండికేట్ కు అండగా ఉన్నారని ఆరోపించారు.

ఈ అన్ని అంశాలకు స్పందించి గత నెల రోజుల నుండి ఎక్సైజ్ సి ఐ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందిచండం లేదని వాపోయారు.ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేదని పేర్కొన్నారు. మద్యం పూటుగా తాగి వెళుతుంటే పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ వారి నుండి లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. మద్యం ప్రియులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇది కూటమి ప్రభుత్వం కు చెడ్డ పేరు తెస్తుందని పేర్కొన్నారు.

# పెద్దేవంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 29:**
పెద్దేవం గ్రామంలో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులను పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ టీడీపీ నాయకులు రేఖపల్లి ముత్యాలరావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు కోడె శంకరం, ఎస్సీ సెల్ నాయకులు తిగిరిపల్లి గోపి, టీడీపీ నాయకులు బోడపాటి గంగరాజు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు నామన చిన్న బూరయ్య, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







## మండలంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం





**కాజులూరు,పెన్‌పవర్,మార్చి29:** మండల పరిధిలోని శలపాక,తణుకువాడ, చేదువాడ,పెనుమళ్ల,మంజేరు,గొల్లపాలెం,శీల,తదితర గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పెనుమాళ్ల గ్రామంలో పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు వనుం వీరబ్రహ్మం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టీడీపీ పార్టీ వ్యవస్థాపకలు స్వర్గీయ ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. పార్టీ నాయకులు పలువురు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. శలపాక గ్రామంలో సర్పంచ్ పోతుల గనిరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు నివాలి అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు భీమారావు మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎంతో కృషిచేశారన్నారు. చేదువాడ గ్రామంలో రెడ్డి శేషారావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. చుండ్రువీర్రాజు చౌదరి గొల్లపాలెంలో పార్టీ జెండా ఆవిష్కరించి ,ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజలకు చేసిన అనేక సేవలను ఆయన కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కండవల్లి శ్రీనివాసరావు, పేపకాయల బాబ్జీ,వల్లు అర్జనరావు,పితాని సూర సేనుడు,పితాని సతీష్,సద్గురుమూర్తి, అంగర కృష్ణ,అంగర శ్రీను, ఆర్యవటం సనపల ధనరాజు ,పెంకే అప్పారావు,కోట తాతబ్బాయి,చందాల ఆదినారాయణ, పుణ్యమంతుల రామకృష్ణ,దడాల నాగార్జున,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ 9.8లక్షల అపరాద రుసుముతో వాహనాలు విడుదల

**రాజవొమ్మంగి, పెన్ పవర్ మార్చ్ 29:**

రాజవొమ్మంగి మండలంలోని అక్రమంగా గ్రావిల్ తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసిన ఘటనలో రూ 9 లక్షల 84 వేల 398 అపరాధ రుసుము విధించగా చెల్లించి శనివారం 3వాహనాలు విడిపించుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి గుమ్మడి ఉషారాణి తెలిపారు. ఫిబ్రవరి 18న మండలం లోని సూరంపాలెం గ్రామ శివారు తెల్ల కొండ ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూమిలో ఫారెస్ట్ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు, జెసిపి ని ఫారెస్ట్ అధికారులు సీజ్ చేసిన సంగతి పాటకులకు విధితమే. ఈ మేరకు వాహన యాజమాన్యం ఫారెస్ట్ అధికారులు విధించిన అపరాధరుసుము చెల్లించి వాహనాలను విడిపించుకోవడం జరిగిందని స్థానికఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## గాజువాక టిడిపి కార్యాలయంలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**గాజువాక పెన్ పవర్, మార్చి 29:** విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 43వ వసంతలు పూర్తి అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సమావేశంలో ప్రసాద శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవాడికి కూడు గూడు మరియు బట్ట నివ్వాలని లక్ష్యంతో భారతదేశ చరిత్రలోనే పార్టీని స్థాపించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ కి దక్కిందని అన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్ర ప్రజల అభ్యున్నత పని చేసినది అన్నారు చంద్రబాబు నాయకత్వంలో కూటమి పెద్దలు సహకారంతో ప్రజా రంజకమైన పరిపాలన ఈ రాష్ట్రానికి అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్టీల్ టిఎన్టిసి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్ సైని రామారావు జిల్లా పార్టీ కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస వర్మ సింగూరు అనంత బీసీ సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్ పోతిన వెంకటేశ్వరరావు గాజువాక తెలుగు యువత నాయకుడు బలగా బాల నాయుడు అధ్యక్ష 64వ అధ్యక్షుడు కొవ్వూరు హరికృష్ణ 69 వ వార్డు ఇన్చార్జ్ అక్కిరెడ్డి శ్రీనివాసరావు 72వ ఇంచార్జ్ అక్కిన లక్ష్మణరావు బీసీ సెల్ డైరెక్టర్ అంగ కృష్ణ రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు చెరుకురీ నాగేశ్వరరావు , పంచదార ఉగ్రం కున వెంకట్రావు పెద్దాడ గాంధీ కనితి సన్యాసమ్మ పెద్దాడ సరోజినీ నమ్మి పుష్పలత టీడీపీ నాయకులు ఉషారాణి

# 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం -బోరగం

**టీ నర్సాపురం, పెన్ పవర్, మార్చి 29:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఏర్పాటు చేసినజెండా ఆవిష్కరణ సభలో తెలుగు తమ్ముళ్లు మాటల యుద్ధం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ ఫోటో లేకపోవడంతో వారి అభిమానులు మండల ప్రెసిడెంట్ నాయుడు రామకృష్ణ గౌడ్ చేసిన పనిని తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై మండల అధ్యక్షులు వారు మహేష్ అభిమాని అసభ్యకరమైన పదాలతో అవమానించారని బహిరంగ చెప్పుకున్నారు. ఇది తగదాని నాయుడు రామకృష్ణ పై మహేష్ అభిమానులు మండి పడ్డారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన ఈ మాటల యుద్ధం ఆఖరికి ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో లేకపోవటం నేను గమనించలేదని తప్పు జరిగిందని ఆ ఫ్లెక్సీ ని తీసి పక్కన పెట్టడంతో గొడవ సద్దుమణిగింది.

అనంతరం ఏపీ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ చేతుల మీదగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి కేక్ ని కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, పార్టీ సాధించిన ప్రతి బీజం యొక్క కార్యకర్తల కష్టం ఉంది అందుకే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని పార్టీలో కార్యకర్తల కష్టం మరవ లేనిదని కేవలం కార్యకర్తల వల్లే పార్టీ నిలబడుతుందని మీ కష్టం వృధా కాకుండా తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు మీ సేవలను ఎప్పుడూ మర్చిపోరని అన్నారు. త్వరలో పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిలో కొంతమందికి నామినేట్ పదవులు అలంకరిస్తారని మిగిలిన వారికి కూడా పార్టీలో ఒక గుర్తింపు తీసుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిలు జయ్యవరపు శ్రీరామమూర్తి, శీలం వెంకటేశ్వరరావు,కొండపల్లి రవి, ఆచంట అనిల్ కుమార్,బంతు సత్యనారాయణ,పిన్నమనేని మధు,కాశననేని వెంకట్రావు, మండం ఆదిత్య కుమార్,సందెపూడి సాయి,వెలిది నాగబాబు,గండబోయిన శీను,తోట లక్ష్మీనారాయణ,అద్దంకి జగ్గారావు,పెద్దిన సత్యనారాయణ, కొల్లి రమేష్,గంట సతీష్ వాసిరెడ్డి రామ్మోహన్,లింగారెడ్డి నాగేశ్వరరావు,చీలక బాలయ్య తో పాటు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో భక్తుల తైలాభిషేకములును స్వీకరించిన శనీశ్వరస్వామి







**కొత్తపేట, పెన్ పవర్, మార్చి29:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర శనీశ్వర స్వామి వారి దేవస్థానం నకు

శనివారం భక్తులు పోటేత్తారు, భక్తులు శాస్త్రోక్తంగా తైలాభిషేకములు నిర్వహించుకుని స్వామి వారి కృప ,కటాక్షములు కలగాలని అత్యంత భక్తి శ్రద్ధలతో తైలాభిషేకములు జరిపి అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ కార్య నిర్వహణ అధికారులు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినారు. ఈ సందర్భంగా శనివారం తైలాభిషేకములు ద్వారా 3లక్షల30వేల8వందల90 రూపాయలు,అన్న ప్రసాదం విరాళాలుగా 76వేల7వందల82 రూపాయలుమొత్తం వెరసి ఆలయానికి 4లక్షల7వేల6వందల72 రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ఉపకమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు ఒక ప్రకటన లో

తెలిపారు. ఈసందర్భంలో హైదరాబాద్ వాస్తవ్యలు డా. రాజేష్ కుటుంబ సభ్యులు తో విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని అన్నదానం విరాళంగా 10వేల1వంద16రూపాయలుఇచ్చి యున్నారు వారికి ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని అందించారు

# నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ హాస్య నటుడు జెన్నీ



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 29:** చింతలూరు నూకాంబికా అమ్మవారిని ప్రముఖ సినీ నటుడు, రచయిత, మూకాభినయ కళాకారుడు పోలాప్రగడ జనార్ధన్ రావు (జెన్నీ) శనివారం దర్శించుకున్నారు. అమలాపురంలో జరుగుతున్న ఒక సినిమా షూటింగ్ కు వచ్చిన ఆయన తన అమ్మమ్మ గారి ఊరు అయిన చింతలూరు వచ్చి ఉత్తర ముఖ వేంకటేశ్వరస్వామివారిని, నూకలమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, చింతలూరు ఫణీంద్ర కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గన్ని వెంకట్రావు, శ్రీమన్నారాయణ తదితరులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం జెన్నీ మీడియాతో మాట్లాడుతూ తన చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు ఊరు చివరగా ఉన్న అమ్మవారి ఆలయం ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిందని సంతోషం వ్యక్తం చేశారు. భక్తుల సహకారంతో అమ్మవారి ఆలయం దినదినాభివృద్ధి చెందడం శుభపరిణామం అన్నారు. దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు భక్తులు సహకారం అందించాలని, నూకాలమ్మ ఆలయం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గానుగుల సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేసులను ఛేదించిన పోలీసులకు అవార్డులు

**ఆలమూరు, పెన్ పవర్,మార్చి 29:** మండల కేంద్రమైన ఆలమూరులో ఖడ్రిక పేటకు చెందిన ఆరుగురు విద్యార్థుల అదృశ్యం కేసును ఒకరోజు గడవకముందే చేదించిన పోలీసులు అవార్డులు అందుకున్నారు. అలాగే అవార్డులతో పాటుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంసలు పొందారు. అవార్డులు అందుకున్న వారిలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ విద్యాసాగర్, ఆలమూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం అశోక్ ఉన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పి బి. కృష్ణారావు చేతుల మీదుగా ఈ అవార్డులను వారికి అందజేశారు. ఈ మేరకు అవార్డులు అందుకున్న పోలీస్ సిబ్బందిని నియోజకవర్గంలో పలువురు అభినందించారు.



# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్,మార్చి 29 :** మండలంలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపడాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాలు ఆవిష్కరించి, పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేసుకుంటూ ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. భారీ కేకులు కట్ చేస్తూ, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఆయా గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17 ఏళ్ళ తర్వాత చెపాక్‌లో విజయం.. డ్రెస్సింగ్ రూమ్‌లో కోహ్లీ అదిరిపోయే స్టెప్పులు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హవా కొనసాగుతుంది. తొలి రెండు మ్యాచ్ ల్లో విజయం సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో కోల్ కతా నైట్ రైడర్స్ ను వారి సొంతగడ్డపైనే చిత్తు చేసిన ఆర్సీబీ.. శుక్రవారం (మార్చి 28) చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో చెపాక్ లో జయభేరి మోగించింది. 17 ఏళ్ళ తర్వాత చెపాక్ లో బెంగళూరు జట్టు విజయం సాధించడం విశేషం. చివరిసారిగా 2008 లో ద్రావిడ్ కెప్టెన్సీలో చెన్నైలో ఆర్సీబీ నెగ్గింది. ఆ తర్వాత 17 ఏళ్లలో ఆ జట్టుకు చెన్నై గడ్డపై పరాజయాలే పలకరించాయి. అయితే ఎట్టకేలకు రజత్ పటిదార్ కెప్టెన్సీలో బెంగళూరు నెగ్గింది. ఈ మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్ లో బెంగళూరు జట్టు సెలెబ్రేషన్స్ ఓ రేంజ్ లో సాగాయి. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ డ్యాన్స్ హైలెట్ గా మారుతుంది. రన్ ఇట్ అప్ అనే పాటకు తనదైన శైలిలో స్టెప్పులు వేశాడు. కోహ్లీ డ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. ఈ మ్యాచ్ లో కోహ్లీ 30 బంతుల్లో 31 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. పతిరానా బౌలింగ్ లో వెంటవెంటనే సిక్సర్, ఫోర్ కొట్టి సత్తా చాటాడు. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 50 రన్స్ తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు

దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 196/7 స్కోరు చేసింది. తర్వాత చెన్నై 20 ఓవర్లలో 146/8 స్కోరుకే పరిమితమైంది. దీంతో ఆడిన రెండు మ్యాచ్ ల్లో విజయాలు సాధించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 4 పాయింట్లతో టాప్ లో ఉంది. ఆర్సీబీ తమ తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 2 న గుజరాత్ టైటాన్స్ పై ఆడుతుంది. బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

# సండే ఒకటే మ్యాచ్.. లక్నో, KKR మ్యాచ్ జరిగేది ఆ రోజే.. వేదిక ఎక్కడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ఆదివారం అంటే క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ కిక్. ఆ రోజు రెండు మ్యాచ్ లు ఉండడంతో అభిమానులు తెగ ఎంజాయ్ చేస్తారు. అయితే రేపు కాకుండా రానున్న ఆదివారం.. అనగా 2025, ఏప్రిల్ 6న కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య జరగనున్న మ్యాచ్ లో చిన్న మార్పు చేశారు. ఆ రోజు జరగాల్సిన మ్యాచ్ ను ఏప్రిల్ 8 కి వాయిదా వేశారు. కొన్ని రోజుల క్రితం వేదికలో మార్పు చేసి అదే రోజు నిర్వహించిన బీసీసీఐ.. తాజాగా వేదిక మార్చకుండా డేట్ ఒక్కటే మార్చారు.దీని ప్రకారం ఏప్రిల్ 6 న జరగాల్సిన కేకేఆర్, లక్నో మధ్య మ్యాచ్ ఏప్రిల్ 8 న మధ్యాహ్నం 3:30 నిమిషాలకు జరుగుతుంది. ఏప్రిల్ 6 న ఒకటే మ్యాచ్ జరగనుంది. హైదరాబాద్ వేదికగా ఉప్పల్ లో సన్ రైజర్స్, గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది. సాయంత్రం 7:30 లకు ఈ మ్యాచ్ జరగనుంది. మంగళవారం (ఏప్రిల్ 8) మాత్రం రెండు మ్యాచ్ లు ఉంటాయి. మధ్యాహ్నం కోల్?కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జయింట్స్ మధ్య మ్యాచ్.. సాయంత్రం చండీఘర్ వేదికగా చెన్నై పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ లు జరుగుతాయి.

**ఈ ఒక్క మ్యాచ్ కే షెడ్యూల్ లో మార్పు ఎందుకు..?**

ఐపీఎల్ షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ కోల్?కతాలోని ప్రతిష్టాత్మక ఈడెన్ గార్డెన్స్?లో జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్ ఉన్న రోజే (ఏప్రిల్ 6) శ్రీరామ నవమి పండుగ ఉంది. శ్రీరామ నవమి సందర్భంగా ప్రతి యేటా కోల్?కతాలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తారు. పండుగ రోజున పశ్చిమ బెంగాల్ అంతటా దాదాపు 20వేలకు పైగా ఊరేగింపులు నిర్వహించే అవకాశం ఉంది. కోల్?కతాలో శ్రీరామ నవమి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించే అవకాశం ఉండటంతో.. అటు ఊరేగింపు వేడుకలకు.. ఇటు మ్యాచుకు బందోబస్తు ఇవ్వడం కష్టమని కోల్ కతా పోలీసులు ఐపీఎల్ మ్యాచుకు అనుమతి నిరాకరించారు.

# స్పిన్ ఆడడంలో అతడిని మించినోడు లేడు: ఆర్సీబీ స్టార్ ఓపెనర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ లో స్పిన్ ఆడగలిగే సామర్థ్యం చాలా కొద్ది మందికే ఉంటుంది. ఫాస్ట్ బౌలర్లను అలవోకగా ఆడేసే బ్యాటర్లు స్పిన్ కు మాత్రం తలవంచుతారు. కానీ కొంతమంది క్రికెటర్లు మాత్రం ఫాస్ట్ బౌలింగ్ తో పోల్చితే స్పిన్ అద్భుతంగా ఆడతారు. ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ లో హెన్రిచ్ క్లాసన్, నికోలస్ పూరన్, శివమ్ దూబే, రజత్ పటిదార్ లాంటి ఆటగాళ్లు స్పిన్ అలవోకగా ఆడేస్తారు. ప్రపంచ టాప్ స్పిన్నర్ అయినా వీరు అలవోకగా ఆడేస్తారనే పేరుంది. తాజాగా ప్రపంచ క్రికెట్ లో స్పిన్ ఎవరు బాగా ఆడతారో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓపెనర్ పిల్ సాల్ట్ చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ పై శుక్రవారం (మార్చి 28) జరిగిన మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 50 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. చెపాక్ లో 2008 తర్వాత ఆర్సీబీ తొలి సారి చెన్నైపై గెలిచింది. ఈ మ్యాచ్ తర్వాత ఆర్సీబీ స్టార్ ఓపెనర్ పిల్ సాల్ట్ తమ జట్టు కెప్టెన్ రజత్ పటిదార్ గురించి మాట్లాడాడు. " పటిదార్ కెప్టెన్సీ అద్భుతం. అతనిలా స్పిన్ ఆడే ఆటగాడిని నేను ప్రపంచ క్రికెట్ లో ఇప్పటివరకు చూడలేదు. ఒత్తిడిలోనూ చాలా ప్రశాంతంగా ఉండగలదు. సమయానికి తగ్గట్టుగా తెలివిని ప్రదర్శిస్తాడు". అని సాల్ట్ అన్నాడు. ఈ మ్యాచ్ లో పటిదార్ 32 బంతుల్లోనే 51 పరుగులు చేసి ఆర్సీబీ టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆల్‌రౌండ్ షోతో చెలరేగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. ఐపీఎల్‌లో రెండో విజయాన్ని సాధించింది. కెప్టెన్ రజత్ పటిదార్ (32 బాల్స్‌లో 4 ఫోర్లు, 3 సిక్సలతో 51), ఫిల్ సాల్ట్ (32), విరాట్ కోహ్లీ (31) రాణించడంతో.. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 50 రన్స్ తేడాతో చెన్నై సూపర్‌కింగ్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 196/7 స్కోరు చేసింది. తర్వాత చెన్నై 20 ఓవర్లలో 146/8 స్కోరుకే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (41) టాప్ స్కోరర్. ధోనీ (30 నాటౌట్), జడేజా (25) ఫర్వాలేదనిపించారు. రజత్ పటిదార్ కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

# అక్కడ సమంతకంటే కీర్తి బెటర్ గా!



బాలీవుడ్ లో సమంత కంటే కీర్తి సురేష్ బెటర్ గా కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుందా? వచ్చిన అవకాశాల్ని తెలివిగా ఒడిసి పట్టుకుంటుందా? అంటే సన్నివేశం అలాగే అనిపిస్తుంది. సమంత బాలీవుడ్ ప్రయత్నా లు గురించి తెలిసిందే. మూడేళ్లగా హిందీ అవకాశాల కోసం సీరియస్ గా ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఇంత వరకూ ఒక్క సినిమాకి కూడా సైన్ చేయలేదు. కేవలం మూడు హిందీ వెబ్ సిరీస్ లు తప్ప ఇంత వరకూ ఒక్క సినిమా కి కూడా కమిట్ అవ్వలేదు.హైదరాబాద్ నుంచి ముంబైకి షిఫ్ట్ అయిన దగ్గర నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. స్టార్ హీరోలతో మంచి ర్యాప్ కూడా ఉంది. బడా నిర్మాణ సంస్థలతోనూ మంచి పరిచయాలున్నాయి. కానీ సమంత వెనుక ఏం జరుగుతుందో ఏమోగానీ సినిమా ఛాన్సులైతే రాలేదు అన్నది వాస్తవంగానే కనిపిస్తుంది. ఆమె కంటే బెటర్ గా కీర్తి సురేష్ కనిపిస్తుంది. కీర్తి సమంత తర్వాతే హిందీ ప్రయత్నాలు మొదలు పెట్టింది.ఇప్పటికే హిందీలో 'బేబిజాన్' అనే సినిమా కూడా చేసింది. అందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. సినిమా సక్సెస్ అయితే కళావతికి కెరీర్ అక్కడ మరింత స్పీడందుకునేది. అలాగని అవకాశాలకు దూరం కాలేదు. 'అక్కా' అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఇప్పుడు ఏకంగా రాక్ స్టార్ రణబీర్ కపూర్ కి జోడీగా నటించే ఛాన్సే అందుకుంది. %-%రామాయణం%-% తర్వాత రణబిర్ కపూర్ నటించనున్న చిత్రంలో హీరోయిన్ గా కీర్తి సురేష్ ని ఎంపిక చేసారు.ఆ ప్రాజెక్ట్ వివరాలు ఇంకా బయటు రాలేదు గానీ కీర్తి ఎంట్రీ మాత్రం కన్ఫమ్ అయింది. వీటితో పాటు కొన్ని కొత్త సినిమాలకు సంబంధించి స్టోరీలు కూడా విందట. కీర్తి బాలీవుడ్ ప్రయత్నాలు మొదలు పెట్టిన ఏడాదిలోనే ఇదంతా జరగడం విశేషం. అయితే కీర్తికి ఆంటోని తట్టిల్ ని పెళ్లి చేసుకోవడం కూడా కలి సొచ్చిందిగా కనిపిస్తుంది. వివాహం అనంతరం మంచి ప్రాజెక్ట్ ల్లో అవకాశాలు అందుకుంటుంది.

అలయ ఎఫ్ స్టైలిష్ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు







ఇటీవల జరిగిన ఈవెంట్‌లో చిత్రాంగద సింగ్ ఎరుపు రంగులో కాలిపోయింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com